మనం హైదరాబాద్

శుక్రవారం | 5 | జనవరి | 2018 | పేజీలు : 16



కాలిబాట కోసం చారిత్రక తప్పిదం చేస్తారా?

చార్మినార్ వద్ద పాదచారులు నడవడానికి బాట నిర్మాణం కోసం మక్కా మసీదు నుంచి జీహెచ్ఎంసీ పనులు ప్రారంభించింది. అయితే చారిత్రక కట్టడాలైన వీటి సమీపంలో ఐదారడుగుల లోతున గోతులు తవ్వి కాలిబాట నిర్మాణం చేయడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం ఎలా అంగీకారం తెలిపిందని స్థానికులు ప్రశ్నించారు.



గ్యాంగ్‌స్టర్ అయుబ్ ఖాన్ విడుదల

హైదరాబాద్, (మనంన్యూస్): గ్యాంగ్ స్టర్ గోల్ట్ స్వగ్లర్‌గా పోలీస్ రికార్డుల్లో ఉన్న గ్యాంగ్ స్టర్ అయుబ్ ఖాన్‌ను పోలీసులు పిడి యాక్టు చట్టంను ప్రయోగించి 11 నెలల 10 రోజుల క్రితం చంచల్ గూడా జైల్లో ఉంచగా హైకోర్టు గురువారం పిడియాక్టును రద్దు చెసింది. దీనితో అయుబ్‌ఖాన్ గురవారం రాత్రి చంచల్ గూడా జైల్ నుండి విడుదలయ్యారు.

అగ్రస్థానానికి..
ఆరు ప్రశ్నలు..!

- ఆరు ప్రశ్నలకు సమాధానాలు చెప్పి బల్దియాను అగ్రస్థానంలో నిలపండి..!
- స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో అడిగే ప్రశ్నలివే..
- నగరంలో భారీగా చైతన్య కార్యక్రమాలు
- జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ,(మనం న్యూస్)




స్వచ్ఛ సర్వేక్షణ్ -2018 నిర్వహణ కోసం హైదరాబాద్ నగరంలో పర్యటించనున్న స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతినిధి బృందం ప్రజలను వివిధ ప్రశ్నలు అడుగుతోంది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హైదరాబాద్ నగరానికి మెరుగైన ర్యాంక్ రావడానికి నగరవాసులు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహణ, పారిశుధ్య కార్యక్రమాల మెరుగు, టాయిలెట్ల నిర్వహణ, తడి, పొడి చెత్త వేర్వేరు డస్ట్‌బిన్ల ఉపయోగం, మెరుగైన పారిశుధ్య కార్యక్రమాల పై ప్రశ్నలను నగరవాసులను స్వచ్ఛ భారత్ మిషన్ బృందం అడగనుంది. మొత్తం ఆరు ప్రశ్నలను నగరవాసులను అడిగితే అన్నింటికి సానుకూల సమాధానం అందజేస్తే 1,400 మార్కులు హైదరాబాద్ నగరానికి వచ్చే అవకాశం ఉంటుంది. అయితే కేవలం స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహణకే

మిగతా 2లో...



తగ్గిన స్వైన్ ఫ్లూ

ప్రస్తుతం స్వైన్‌ఫ్లూ వ్యాధి సోకిన వారు లేరు



"స్వైన్‌ఫ్లూ వైరస్ ప్రభావం పై ఇంటి గ్రేటెడ్ డిసిజ్ సర్వేలెన్స్ ప్రోగ్రాం అధికారిణి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బలక్ష్మి ని మనం న్యూస్ ప్రశ్నించగా స్పందించిన ఆమె మాట్లాడుతూ ప్రారంభంలో వందలాది మంది తెలుగురాష్ట్రాల్లో మరణించారు. తరువాత విడతల వారిగా ప్రజల్లో అవగాహన పెరిగింది. 2017 సంవత్సరంలో 20 వేల 163 మందికి స్వైన్‌ఫ్లూ పరీక్షలు జరగగా అందులో 15వేల 918 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. వీరిలో ఆలస్యంగా చికిత్సలకు వచ్చినవారు, 21మంది చికిత్సలు పొందుతూ మృతి చెందారు. ప్రస్తుతం ఐపిఎంలో ప్రతిరోజు సుమారు 20 మందికి స్వైన్‌ఫ్లూ పరీక్షలు జరుపుతున్నాం. వీరిలో ఇద్దరికి మాత్రమే వ్యాధి నిర్ధారణ జరగగా చికిత్సలు అందిచడంతో సాధారణ స్థితికి చేరుకున్నారన్నారు. ఎవ్వరు స్వైన్‌ఫ్లూ వైరస్‌కు బయపడవద్దు మెరుగైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు."

– డాక్టర్ సుబ్బలక్ష్మి

- 2017లో తగ్గిన స్వైన్ ఫ్లూ మరణాలు
- రాష్ట్రసర్వేలెన్స్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బలక్ష్మి
- స్వైన్‌ఫ్లూతో 2017లో 20,163 పాజిటివ్ కేసులు నమోదు.
- చికిత్సలు పొందుతూ 21 మంది మృతి
- 15లక్షల మందికి వైద్యపరీక్షలు, ప్రతిరోజు 20మందికి పైగా

2 లో..

మీటర్ రీడర్లకు ముగిసిన శిక్షణ

హైదరాబాద్ సిటీ, జనవరి 3(మనం న్యూస్): జలమండలి ఔట్సోర్సింగ్ మీటర్ రీడర్లకు నగదు రహిత లావాదేవీలు, స్వైపింగ్ యంత్రాల వినియోగంపై శిక్షణ కార్యక్రమం ముగిసిందని జలమండలి రెవెన్యూ డైరెక్టర్ బి. విజయ్ కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ఓ అండ్ ఎమ్ డివిజన్ నెం.1,2,4 మరియు 12, 13 లకు చెందిన మీటర్ రీడర్లకు జలమండలి ప్రధాన కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డైరెక్టర్ విజయ్‌కుమార్ రెడ్డి గారు మీటర్ రీడర్లకు వినియోగదారుల ఇంటివద్దే నగదు రహిత లావాదేవీలు చేపట్టడం, స్వైపింగ్ యంత్రాలు ఏవిధంగా వినియోగించాలనే అంశంపై శిక్షణ ఇచ్చారు. నేటితో మీటర్ రీడర్ల శిక్షణ కార్యక్రమాలు ముగిసినట్లు డీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సీజీఎమ్ వెంకటేశ్వర్ రావు, రెవెన్యూ ఓఎస్డీ ఎస్. ఆనంద్ స్వరూప్‌తో పాటు ఓ అండ్ ఎమ్‌జీఎంలు, మీటర్ రీడర్లు పాల్గొన్నారు.

శ్రీమతి తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ



ఎల్‌బీనగర్, జనవరి 04, మనం న్యూస్: కైర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీమతి తెలంగాణ పోస్టర్‌ను రాష్ట్ర గవర్నర్ నరసింహన్ దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీమతి తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్ లక్ష్మీజగదీశ్వరి మాట్లాడుతూ మహిళలకు జరుగుతున్నా అన్యాయాలు, హక్కులపై మహిళల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కైర ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మందు కొట్టడానికి కాదేదీ అనర్హం..!

స్మశానవాటికల్లో సిట్టింగులు.. సమాధులే బెంచీలు..

అభివృద్ధి పనుల పరిశీలనలో అవాక్కయిన మేయర్

మందుబాబులను పోలీసులకు పట్టించి షాక్..

కాపలా సిబ్బందిది ప్రేక్షకపాత్ర.. మేయర్ ఆగ్రహం

హైదరాబాద్ సిటీ, జనవరి 3(మనం న్యూస్): నగరంలోని ఓ ప్రముఖ శ్మశాన వాటికలో జోరబడి మందు కొడుతున్న యువకులను చూసి నగర మేయర్ బొంతు రామ్మోహన్ షాకయ్యారు. అనంతరం వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అరెస్టు చేయించి షాకిచ్చారు. ఈ సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పంజాగుట్ట హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి పనులు పరిశీలించేందుకు నగర మేయర్ బొంతు రామ్మోహన్ అక్కడికి వచ్చారు. ఆ సమయంలో కొంతమంది యువకులు సమాధులను టేబుళ్లుగా మార్చుకొని దర్జాగా మందుకొడుతూ కనిపించి మేయర్‌ను ఆశ్చర్యానికి గురి చేశారు. ఆ సంఘటనతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మేయర్ వారిని అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇంత జరుగుతుంటే ఏం చేస్తున్నారని పోలీసులను ప్రశ్నించారు. కాగా, మందు కొడుతున్న యువకుల్లో ఒకరు ఆ వార్డు సభ్యురాలు జయలక్ష్మి కుమారుడు కూడా ఉండటం గమనార్హం. 21 ఏళ్ల లోపు వారికి వైన్స్‌లో మద్యం ఇవ్వకపోవడం, మద్యం షాపుల్లో కూర్చొనివ్వకపోవడం చేస్తున్న కారణంగా కొంతమంది యువకులు ఇలా స్మశానాలను సైతం ఆశ్రయించి మందుకొడుతున్నట్లు తెలుస్తోంది. దీంతోపాటు శ్మశానాల భద్రతా లోపం కూడా ఎంత డొల్లగా ఉందో దీన్ని బట్టి అర్థమవుతుంది.

బల్దియాలో 'టీమ్' ఫార్ములా..!

- **జియోట్యాగింగ్‌పై అధికారులకు శిక్షణ**
- **ఇంజనీరింగ్ విభాగానికి సాంకేతికత జోడింపు**
- **అమలు చేస్తున్న తొలి సంస్థ బల్దియా..**
- **జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి**

హైదరాబాద్ సిటీ, జనవరి 3(మనం న్యూస్): గ్రేటర్ హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టే పలు ఇంజనీరింగ్ పనులను ఆన్‌లైన్‌లో కొలతలు చేపట్టి బిల్లులను చెల్లించేందుకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పనుల నిర్ధారణ, పర్యవేక్షణ వి. దానాన్ని (టీమ్)ను జీహెచ్ఎంసీ అమలు చేస్తోంది. బిల్లుల చెల్లింపు, పనుల బుక్ మెజర్మెంట్లను పారదర్శకంగా చేపట్టడం ద్వారా బిల్లుల చెల్లింపులో ఏ విధమైన ఆరోపణలకు తావివ్వకుండా ఉండేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ పనుల నిర్వహణపై ప్రత్యేక



సాఫ్ట్‌వేర్, మొబైల్ అప్లికేషన్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ రూపొందించింది. 'టీమ్' అని పిలిచే ఈ ఆధునిక సాంకేతిక విధానం నిర్వహణపై జీహెచ్ఎంసీలోని అన్ని ఇంజనీరింగ్ విభాగాల ఇంజనీర్లకు గురువారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి. జనార్దన్‌రెడ్డి అడిషనల్ కమిషనర్ భారతిహోళీకేరి, సీతలు జియాఉద్దీన్, సురేష్, శ్రీధర్ ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి.జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ పనుల నిర్వహణ, బిల్లుల చెల్లింపులో పారదర్శకత ఉండేందుకు ఈ 'టీమ్' విధానం తోడ్పడుతుందని తెలిపారు. దేశంలో మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ సంస్థల్లో ఈ విధమైన విధానం అమలు చేస్తున్న మొట్ట మొదటి సంస్థ జీహెచ్ఎంసీ అని వెల్లడించారు. 'టీమ్' విధానం వల్ల జీహెచ్ఎంసీ చేపట్టే ఇంజనీరింగ్ పనులు, చెల్లింపులలో పారదర్శకత, జవాబు దారితనం పెరగడంతో పాటు బిల్లుల చెల్లింపులో వివిధ స్థాయిల్లో మెరుగైన పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. మెజర్మెంట్ బుక్ ఏ విధమైన జాప్యం లేకుండా వేగంగా, సమర్థవంతంగా పనుల నిర్వహణ ఉంటుందని తెలిపారు. గురువారం నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి చీఫ్ ఇంజనీర్ నుంచి సహాయ ఇంజనీరింగ్ వరకు దాదాపు 400మంది హాజరయ్యారు.

అగ్రస్థానానికి.. ఆరు ప్రశ్నలు..!

(మొదటి పేజీ తరువాయి)

కాకుండా హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా, బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరంగా తీర్చిదిద్దడానికి జీహెచ్ఎంసీ చేపట్టిన పలు స్వచ్ఛత కార్యక్రమాలపై సానుకూల స్పందన నగరవా సుల్లో ఏర్పడింది. హైదరాబాద్ నగరాన్ని ఓడీఎఫ్ నగరంగా కూడా స్వచ్ఛ భారత్ మిషన్ ప్రకటించడంతో స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహణపై హైదరాబాద్ నగరవాసుల్లో పెద్ద ఎత్తున చైతన్య కార్యక్రమాలు నింపేందుకు పలు చర్యలు చేపట్టామని జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి.జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరవాసులు ఈ క్రింది ప్రశ్న లపై అవగాహన కలిగి ఉండడంతో పాటు త్వరలో పర్య టించే స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతినిధులకు సంతృప్తికర సమాధానాలు ఇవ్వడం ద్వారా హైదరాబాద్ నగరాన్ని అగ్రస్థానంలో నిలపడానికి తోడ్పడాలని నగర మేయర్ బొంతు రామ్మోహన్ పేర్కొన్నారు.

1. స్వచ్ఛ ర్యాంకింగ్ నిమిత్తం స్వచ్ఛ సర్వేక్షణ్-2018 కార్యక్రమంలో మీ నగరం పాలుపంచుకుంటున్న విషయం మీకు తెలుసా?
2. మీ ప్రాంతం గత సంవత్సరం కన్నా ఇప్పుడు పరిశుభ్రంగా, స్వచ్ఛంగా ఉన్నట్టు మీరు గమనించారా...?
3. ఈ సంవత్సరం బహిరంగ స్థలాల్లో ఏర్పాటు చేసిన చిన్న చిన్న చెత్త డబ్బాలను ఉపయోగించడం మీరు ప్రారంభించారా..?
4. ఈ సంవత్సరం మీరు మీ ఇంటి నుంచి చెత్త సేకరణ అనే కార్యక్రమం ఇంటింటికి వెళ్లి వేరు వేరు చేసి ఆ చెత్త తీసుకుని వెళ్తున్న విధానం మీకు తృప్తిగా ఉందా..?
5. నగరంలో బహిరంగ మూత్ర విసర్జన, మల విసర్జన అనేది గత సంవత్సరంతో పోలిస్తే మరుగుదొడ్లు/ టాయిలెట్ల సంఖ్య పెంచిన కారణంగా తగ్గినట్టుగా మీరు భావిస్తున్నారా..?
6. కమ్యూనిటీ టాయిలెట్లు/ పబ్లిక్ టాయిలెట్లు (సాముదాయక మరుగుదొడ్లు/ ప్రజా మరుగుదొడ్లు) అనేవి ప్రస్తుతం ఎక్కువ శుభ్రంగాను మరియు అందరికీ అందుబాటులో ఉన్నాయా..?

పై ఆరు ప్రశ్నలకు టోల్ ఫ్రీ నెంబర్ 1969కు ఫోన్ చేసి కానీ www.swachhsurvekshan2018.టజ కిగాని లేదా swachhata app ద్వారా గాని తెలియచేసి హైదరాబాద్ నగరాన్ని అగ్రస్థానంలో నిలపాలని జీహెచ్ఎంసీ విజ్ఞప్తి చేసింది.

ఈసారి నెగటివ్‌మార్కులు కూడా..!

స్వచ్ఛ్ సర్వేక్షణ్-2017 కు భిన్నంగా ఈ సారి పోటీ పరీక్షల్లో మాదిరిగా నెగటివ్ మార్కులు కూడా ప్రవేశపెట్టారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పరీక్షకు మైనస్ మార్కులు కూడా ఉంటాయని బల్దియా అధికారులు తెలిపారు. అధికారులు ఇచ్చిన రిపోర్టు, ప్రజలు నుంచి వచ్చే స్పందన ట్రాలీ కాకుంటే స్వచ్ఛ సర్వేక్షణ్ అధికారులు నెగటివ్ మార్క్ కింద పరిగణిస్తారన్నారు. స్వచ్ఛసర్వేక్షణ్ 2017లో దేశంలో 434 నగరాలు మాత్రమే స్వచ్ఛసర్వేక్షణ్‌లో ఉన్నాయని ఈ సారి మాత్రం దేశంలోని అన్ని మున్సిపాలిటీలు పోటీలు ఉన్నారని తెలిపారు.

తగ్గిన స్వైన్ ఫ్లూ

హైదరాబాద్, జనవరి4(మనం న్యూస్) చలికాలం విజ్రుంభించే గుణంకలిగిన ఎన్ 1, హెచ్,1. వైరస్ తొలిసారిగా నగరంలో 2011లో మరణ మృదంగం సాగించింది. ఈ వైరస్ ప్రభావంతో వందలాది మంది మృతి చెందారు. పలురకాల పరీక్షల అనంతరం ఈవైరస్‌నుస్వైన్‌ఫ్లూ వైరస్‌గా పేర్కొన్నారు. వైద్యనిపుణులు. ఈవైరస్ ప్రభావంతో ఎయిర్‌పోర్టులో స్క్రీనింగ్ టెస్టులు జరిపారు. నగరంలో ఉస్మానియా, గాంధీ, ఇండియన్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎం) నారాయణ గూడాలో పదుల సంఖ్యలో స్క్రీనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి అనుమానం ఉన్న ప్రతి ఒక్కరికి వైద్యపరీక్షలు జరిపారు. దీనితో పాటు జిల్లాస్థాయిలో చికిత్సల కోసం ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. ప్రతిసంవత్సరం అక్టోబర్ మాసం నుండి మార్చి రెండవ వారం వరకు స్వైన్‌ఫ్లూ మహామ్మారి బారిన పడకుండా ప్రభుత్వ ఆసుపత్రులు , సంగసేవకులు, వివిధ రాజకీయ్యపార్టీల నాయకులు మాస్కులను అందించారు, తరువాత హోమియో మెడిసినస్, అందించారు. దీనితో హోమియోపతి మందులకోసం కొందరు ఉచితంగా పంపిణీ చేశారు. అయినప్పటికి గ్రామీణ ప్రాంతాల్లోకి ఈ వైరస్ వెల్లడంతో పాటు నగరంలో స్లమ్ మురికి వాడలు వంటి ప్రాంతాల్లో వైరస్ ప్రభావం చూపింది. దీనితో ఎంతో మంది మృత్యువాత పడ్డారు, అనంతరం స్వైన్‌ఫ్లూకి టామీఫ్లూ అనే మందు తెరపైకి వచ్చింది. కొన్ని రకాల ఇంజె క్షన్లు ఇమ్యూనిటి పవర్‌ను పెంచడానికి అందుబాటులోకి వచ్చాయి. దీనితో స్వైన్‌ఫ్లూ వైరస్ ప్రభావం పై ప్రజల్లో అప్రమత్తత రావడం జరిగింది. తాజాగా 201లో ఏప్రిల్ , మే. మాసంలో ఉష్ణోగ్రతలు 38, 40 డిగ్రిలు ఉన్న సమయంలో సైతం స్వైన్‌ఫ్లూ వైరస్ తన ప్రభావాన్ని పెంచుకుంటు వాతావరణ ఒకు అనుగుణంగా తన శక్తిని పెంచుకొని ప్రజలపై ప్రభావం చూపుతుందని వైద్యులు పలుపరీక్షల నిమిత్త ం వైరస్ శాంపిల్స్‌ను పూణాలోని సెంట్రల్ ల్యాబ్స్‌కు పంపి నిర్ధారించారు.

అనంతరం స్వైన్‌ఫ్లూ వైరస్ ప్రభావాన్ని తగ్గించడానికి పలురకాల సూచనలతో పాటు మందులను అందుబాటులోకి తెచ్చి ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్సలు అందించారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి ప్రత్యేక చోరవతీసుకొని ప్రజల్లో అప్రమత్తత, చికిత్సల వివరాలను ప్రజల్లోకి తీసుకు వెల్లడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దీనితో లక్షల్లో ఉన్న బాధితులసంఖ్య 2017లో పూర్తిగా అదుపులోకి వచ్చి బాధితులసంఖ్య తగ్గింది.

కల్యాణలక్ష్మి పేదలకు వరం లాంటిది

నాచారం/ఉప్పల్,జనవరి 4 మనం న్యూస్ : పేదల కుటుంబాలలో పుట్టిన అడ్డ బిడ్డలకు కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ పథకాలు వరం లాంటివని ఉప్పల్ ఎమ్మె ల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. గురువారం నాచారం డివిజన్ పరిధిలోని పలువురికి కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి వాటిని సక్రమంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నయి అన్నారు. నాచారం డివిజన్‌లో నిపేదల కుటుంబాలలో జన్మించిన అడ్డ బిడ్డలకు ప్రభుత్వ తోడ్పుటునందించేందుకు ముందుకు వచ్చి కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకం ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన వారికి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల తహశీల్దార్ రమేష్‌బాబు, బీజేపీ నాచారం డివిజన్ అధ్యక్షులు పోతాగని గోపాల్ గౌడ్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి అన్వర్, నాయకులు హనుమంతు, చంద్రమౌళి, రాజిరెడ్డి, నర్సింహ్మారెడ్డి, కాంత్రి, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్

సరైన అనుమతులు లేకుంటే కఠిన చర్యలు

ఎల్.బి.నగర్, జనవరి 04, మనం న్యూస్ : సరైన అనుమతులు, సామర్థ్యం లేని వాహనాలను రోడ్లపైకి తీసుకురావద్దని, వాటిపై కఠిన చర్యలు తప్పవని మలక్ పేట్ ఆర్.టీ.ఓ నాగరాజు అన్నారు. గురువారం గండిపేటలోని ఒక ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సు రోడ్ టాక్స్ చెల్లించకుండా తిరుగుతుండడంతో ఆర్‌టీఓ ఆదేశాల మేరకు ఏ.ఎం.వి.ఐ రజని ఆర్.టీ.ఓ సిబ్బందితో కలిసి వెళ్లి రామంతాపూర్లో ఆ బస్సును సీజ్ చేసి నాగోల్ తరలించారు. ఈ సందర్భంగా ఆర్.టీ .ఓ నాగరాజు మాట్లాడుతూ సరైన సామర్థ్యం లేని వాహనాలు, తగిన అనుభవం లేని డ్రైవర్ల వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతాయని, అందరు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు.



కళాశాల బస్సు ను సీజ్ చేసిన ఏ.ఎం.వి.ఐ రజని, సిబ్బంది

కంపోస్టు తయారీ ప్రక్రియను పరిశీలించిన మెదక్ మున్సిపల్ కమిషనర్



మెదక్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు, సిబ్బందితో బోడుప్పల్, మున్సిపల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, తదితరులు

ఉప్పల్ జోన్, (మేడిపల్లి) జనవరి 4 (మనం న్యూస్) : వెర్మీ కంపోస్టు తయారీ ప్రక్రియ, తడి పొడి చెత్త విభజన ప్రక్రియ, సోలైడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ గురించి వివరించేందుకు పరిశీలించేందుకు మెదక్ మున్సిపల్ కమీషనర్ ప్రసాద్ రావు బోడుప్పల్ పురపాలక సంఘానికి విచ్చేశారు. బొడుప్పల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి, వారి సిబ్బంది వెర్మి కంపోస్టు కోసం మెదక్ మున్సిపల్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వెర్మీ కంపోస్టు తయారీ ప్రక్రియ,తడి పొడి చెత్త విభజన ప్రక్రియ, సోలైడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ గురించి చర్చించారు. ఈ కార్య క్రమంలో బొడుప్పల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ జనార్ధన్ రెడ్డి, ఏఇలు, టౌన్ ప్లానింగ్ అధికారితో పాటు మెదక్ మున్సిపల్ సిబ్బంది లావణ్య, సునీత, సాజీద్, శ్రీను, వెంకట్ ,కిరణ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించేందుకు సిబ్బంది కృషి చేయాలి



సానిటేషన్ సిబ్బందితో సమావేశమైన రామంతాపూర్ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న తదితరులు

ఉప్పల్, జనవరి 4(మనం న్యూస్) : రామంతాపూర్ పరిసర ప్రాంతాల్లో సానిటేషన్ పనులను సక్రమంగా నిర్వహించేందుకు సానిటేషన్ సిబ్బంది బాధ్యతతో పని చేయాలని రామంతాపూర్ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం ఉప్పల్ జీహెచ్‌ఎంసి కార్యాలయంలో సానిటేషన్ సిబ్బంది, జవాన్లతోటి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్‌లోగల ఆయా ప్రాంతాలలో సానిటేషన్ పనులను సక్రమంగా నిర్వహించి చెత్తలేని రామంతాపూర్ డివిజన్‌గా పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిసి డాక్టర్ యాదగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాపర్టీ ట్యాక్సును వసూలు చేయాలి

ఉప్పల్, జనవరి 4 (మనం న్యూస్) : ఉప్పల్‌లోని నాలుగు డివిజన్లు హబ్సీగూడా, రామంతాపూర్, ఉప్పల్, చిల్కానగర్ ప్రాంతా లలో ప్రాపర్టీ ట్యాక్సులను ఖచ్చితంగా వసూలు చేసి ఉప్పల్ జీహెచ్ ఎంసిని నెంబర్ వన్ స్థానంలో నిలుపాలని ఉప్పల్ జీహెచ్‌ఎంసి డిసి డాక్టర్ యాదగిరి రావు అన్నారు. ఇందులో భాగంగా గురువారం జరిగిన సమావేశంలో ట్రేడ్ లైసెన్సులు, ప్రాపర్టీ ట్యాక్సులను వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసిఎస్, ఎస్ఎస్, టిఐఎస్, బిసిఎస్, ఎస్‌జెఎస్, ఎస్‌ఫ్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఉప్పల్ డిసి డాక్టర్ యాదగిరి రావు



ఇంజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంటెడర్ నారాయణ పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. హయత్ నగర్, మనం న్యూస్

నాయిబ్రాహ్మణుల అభ్యున్నతికై సహాయసహకారాలు అందజేస్తా



నాయి బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడుగా నియమించబడ్డ పయ్యావుల సంతోష్‌ను పూలమాలతో సన్మానిస్తున్న నాయిబ్రాహ్మణుల సంఘం

ఉప్పల్ జోన్, జనవరి 4 (మనం న్యూస్) : నాయి బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి రావల్సిన రాయితీలను ఇప్పించి వారి అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని బొడుప్పల్, ఫీర్జాధిగూడా మున్సిపల్ పాల్ అధ్యక్షుడు పయ్యావుల సంతోష్ అన్నారు. బొడుప్పల్, ఫీర్జాధిగూడా జంట మున్సిపల్ సర్కిళ్ల పరిధిలో పయ్యావుల సంతోష్‌ను రెండవసారిగా అధ్యక్షుడినిగా ఎన్నుకున్న సందర్భంగా ఆయనను నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు ఆయనను పూలమాల వేసి షాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పయ్యావుల సంతోష్ మాట్లాడుతూ ఏ నమ్మకంతోనైతే తన ను తన కుల సంఘం నాయకులు రెండవసారి తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందులకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తాను శాయశక్తులా నాయిబ్రాహ్మణుల అభివృద్ధి కోసం పాటు పడుతానన్నారు.

అదే విదంగా తెలంగాణ ప్రభుత్వం హయంలో నాయిబ్రాహ్మనులకు వృత్తి నైపుణ్యతను పెంపోందించేందుకు ఆదునిక పనిముట్లను ప్రభుత్వం ఉచితంగా ప్రతి ఒక్కరికి అందజేయాలని, కుల వృత్తిని నమ్ముకొని బ్రతుకుతున్న వారికి ప్రభుత్వం పలు రాయితీలు కల్పించి ఆదుకోవాలని, వృద్దాప్యంలో ఉన్న వారికి ప్రత్యేకంగా పెన్షన్ ఇప్పించాలని ఆయన ప్రభు త్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు సత్యనారాయణ, బి.శ్రీనువాసు, వెంకటేశ్, నర్సింహ్మా, సాయిబాబ, ఆంజనేయులు, రమేశ్, మహేందర్, పాండు, రమేశ్, సంతోష్, ప్రశాంత్, సాయి, సుదర్శన్, నరేశ్, అంజయ్యా, సతీశ్, అంజి తదితతరులు పాల్గొన్నారు. కాగా తనను ఎన్నుకున్న రెండు మున్సిపాలిటీల నాయి బ్రాహ్మణ సంఘం నాయకులకు, సభ్యులకు నూతన అధ్యక్షుడు పయ్యావుల సంతోష్ కృత జ్ఞతలు తెలిపారు.

పేదలను ఆదుకుంటున్న సీఎంఆర్ఎఫ్



ఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్

అమీర్‌పేట, జనవరి 4, మనం న్యూస్: ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్సకు దూరమవుతున్న పేదలను సీఎం సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) ఆదుకుంటోందని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు వైద్య చికిత్సల నిమిత్తం గురువారం మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేటర్ స్థాయి వైద్యం అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను కోట్లాది రూపాయలను ఖర్చుచేసి ఎంతో అభివృద్ధి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట కార్పొరేటర్ నామన శేషుకుమారి, నాయకులు వడ్డె కరుణాకర్ రెడ్డి, లక్ష్మి, చిన్నా యాదవ్, జోగిందర్ సింగ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు ముందుకు రావాలి

- కార్పొరేటర్‌కొలను లక్ష్మి బాల్ రెడ్డి



తన కారు ఇంజిన్‌లో చేసిన మార్పును వివరిస్తున్న కార్పొరేటర్

అమీర్‌పేట, జనవరి 4, మనం న్యూస్ : వాహనాల సంఖ్య పెరుగుతుండడంతో రోజు రోజుకు వాయు కాలుష్యం పెరుగుతుందని సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అన్నారు. కాలుష్య నివారణకు కార్బన్ 2 గ్రీన్, కాస్మో ట్రేడేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు వాహనాల్లో ప్రత్యేక సాంకేతికతను ఏర్పాటు చేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. కార్పొరేటర్ వాహనంలో అమర్చిన సాంకేతిక పరికరాల గురించి గురువారం ఆమె వివరించారు. ఈ కార్య క్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఖలీల్ బేగ్, కొలను బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దశల వారిగా సమస్యలు పరిష్కరిస్తా

- సర్పంచ్ బద్దం స్వరూప



సభలో మాట్లాడుతున్న ఇంచార్జి బద్దం స్వరూప

తుర్కయంజాల్, జనవరి 04, మనం న్యూస్: గ్రామంలోని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానని రాగన్నగూడ ఇంచార్జి సర్పంచ్ బద్దం స్వరూప వెంకట్‌రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం రాగన్నగూడ గ్రామసభను గురువారం ఇంచార్జి సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి తేజ్‌సింగ్ నాయక్ ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. గ్రామంలో పందుల సమస్య ఎక్కువై ఉదని, దీంతో రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పార్కు స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని పలువురు గ్రామసభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఇంచార్జి సర్పంచ్ స్వరూప మాట్లాడుతూ గ్రామ స్తులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిం చేందుకు చొరవ తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చెరుకు రఘునాథ్‌గౌడ్, చెవుల ఉమా శ్రీశైలం, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి తేజ్‌సింగ్‌నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి కృషి : మంత్రి

అమీర్‌పేట, జనవరి 4, మనం న్యూస్ : సనత్ నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర మత్స్య, పాడి పరిశ్రమ, పశు సంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో గురు వారం పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి గురు వారం ప్రారంభించారు. బోయగూడలో రూ. 64 లక్షలతో, పంచశీల కాలనీలో రూ.9 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు పనులు, సాయిబాబా ఆలయం వద్ద రూ.1.6 లక్షలతో నిర్మించనున్న సీవరేజ్ పైపు లైను పనులు, వెంకటాపురం పార్కు వద్ద చేపట్టనున్న మంచినీటి పైపులైను పనులకు మంత్రి తలసాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. అధికారులను సమన్వయ పరచుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొనే సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు హేమలత, ఆకుల రూప, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శంకరయ్య, డీఎంసీ శైలజ, ఈఈ సురేశ్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రాజేందర్, ఏఈ సరళ, ఎస్ఈ అశ్విన్, జలమండలి డీజీఎం సునీల్, మేనేజర్ శీలారాణి, ఉద్యానవన అధికారి మహేందర్, ఏఎంహెచ్ఓ వెంకటరమణ, ఎలక్ట్రికల్ ఏఈ ఉపేందర్, వీధి దీపాలు డీఈ మహేశ్వర్, టిఆర్ఎస్ నాయకులు ఆకుల హరికృష్ణ, నాగులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్

కార్మికుల కష్టాలు తెలుసిన ముఖ్యమంత్రి కేసీఆర్



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జి కుర్మన్న

నాచారం, జనవరి 4 మనం న్యూస్: కార్మికుల కష్టాలు తెలసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని కాప్రా సర్కిల్ తెలంగాణ మున్సిపాల్ కార్మిక సంఘం అధ్యక్షులు జి కుర్మన్న అన్నారు. నూతన సంవత్సరంను పురస్కారించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికుల యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని దీమ వ్యక్తం చేశారు. కార్మికుల కష్టాలు తెలిసిన నాయకుడు రాష్ట్రం పరిపాలన దక్షుడుగా పని చేస్తుంటే అందులో కార్మికులు కష్టాలను మర్చి వారి జీవితాలను గడుపుతున్నారని అన్నారు. మున్సిపాల్ కార్మికులకు సకల సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వం టిఆర్ఎస్ అన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు కేసీఆర్‌కు నూతన సంవత్స శుభాకాంక్షలు తెలిపారు. ఫోటో రైటప్: 2) కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల.

అర్హులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల

అమీర్‌పేట, జనవరి 4, మనం న్యూస్: అర్హులైన వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి కోరారు. బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. వాటిని అర్హులైన వారు ఉపయోగించుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట వీఆర్ఓ వెంకటేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కాంప్లెక్స్‌లో సెక్యూరిటీ గార్డులపై దాడి



గాయపడిన విడిది కాంప్లెక్స్ సెక్యూరిటీ గార్డు

అమీర్‌పేట, జనవరి 4, మనం న్యూస్: బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ బోనాల కాంప్లెక్స్‌లో సెక్యూరిటీ గార్డులను కొందరు ఆకతాయిలు చితకబాదిన సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ వాహెదుద్దీన్ తెలిపిన వివరాలప్రకారం బుధవారం రాత్రి నరేశ్, లోకేశ్, చింటూ, అష్రఫ్ అనే వ్యక్తులు మద్యం మత్తులో కాంప్లెక్స్ వద్ద గొడవ చేస్తుండగా చుట్టు పక్కల వారు సెక్యూరిటీ గార్డులకు తెలిపారు. దీంతో వారు గొడవను ఆపడానికి వెళ్ళగా మమ్మల్నే ఆపుతావా అంటూ బెదిరిస్తూ సెక్యూరిటీ గార్డులను చితకబాదారు. అందులో ఒకరికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితుడు కిషన్ జాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నలుగురిలో ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన వారిని త్వరలోనే అదుపులోకి తీసుకోకున్నట్లు వెల్లడించారు. తాగుబోతుల దాడిలో గాయపడిన సెక్యూరిటీ గార్డులను ధర్మకర్తల మండలి సభ్యులు బి.ఆర్.నారాయణరాజు, ఎం.రమేశ్‌లు పరామర్శించారు.

అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా...

ఇదిలా ఉండగా బోనాల కాంప్లెక్స్ అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని.. కొందరు స్థానికంగా ఉండే ఆకతాయిలు నిత్యం రాత్రివేళ సెక్యూరిటీ గార్డులను బెదిరిస్తూ మద్యం సేవిస్తూ కాంప్లెక్స్‌ను బారుగా మార్చారని స్థానికులు ఆరోపించారు. పోలీసులు నిఘా ఉంచి ఆకతాయిల ఆట కట్టించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

గీత గౌడ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

అమీర్‌పేట, జనవరి 4, మనం న్యూస్: సావిత్రి భాయ్ పూలె జయంతి సందర్భంగా ఉత్తమ సంఘసేవకురాలిగా అవార్డు అందుకున్న యూసుఫ్‌గూడ డివిజన్ వార్డు మెంబరు గీత గౌడ్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, నాయకులు బసవరాజ్, నర్సింగ్ దాస్, మామిడాలరాజు, రత్న కుమారి, స్రవంతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



గీత గౌడ్‌ను సన్మానిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఔటర్‌పై అదుపు తప్పిన లారీ : ఇద్దరు మృతి

కీసర, డిసెంబర్04, (మనంన్యూస్) : కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని యాద్గిరిపల్లి గ్రామ సమీపంలో ఔటర్ రింగు రొడ్డుపై మహరాష్ట్రకు చెందిన కంటైనర్ లారి బోల్తా ఇద్దరు దుర్మరణం చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహరాష్ట్ర నాగ్పూర్ నుండి చెన్నైకు వెళ్తున్న భారి కంటైనర్ ఎమ్‌హెచ్ 06 8క్యూ 4707 నెంబర్ గల లారి ముందు చక్రం ఫంచర్ అవడంతో అదుపుత ప్పి ప్రమాదానికి గురైంది. ఇందులో సిమెంట్ దిమ్మెలతో వెలుతున్న లారి, వాహనంలో ఉన్న వారిపై సిమెంట్ దిమ్మెలు పడటంతో ఐదుగురిలో ఇద్దరు మృతి చెంద గా మరో ముగ్గురికి తీవ్రగాయాయి. వీరు ఉత్తర ప్రదేశ్ లక్నోకు చెందిన వాసులుగా వీరిలో రాజేష్ మిస్రా(45) మ అతి చెందగా మరో వ్యక్తి పండిత్(35)గా గుర్తిం చి వీరిని అంబులెన్సులో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారని, గాయపడిన వారిలో లారి డ్రైవర్ చంద్రకార్ పటేల్, అఖిలేష్ ఢిల్లిశ్వర్ సరోజ్‌లు గుర్తించారరు. సంఘటన స్థలా నికి చెరుకున్న సిఐ సురేందర్ గౌడ్, ఎస్సై రవి కుమార్‌లు గాయపడిన వారి వివరాలు తెల్సుకుని ఈ ప్రమాదంలో మృతి చెందిన పోస్టుమార్టం నిమి త్తం గాంధి ఆసుపత్రికి తరలించి కేసే నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదానికి గురైన లారీ, మృతి చెందిన వ్యక్తి

తెలంగాణ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం


రాయదుర్గంలో శంకుస్థాపనలో పాల్గొన్న గాంధీ, సాయిబాబ

గచ్చిబౌలి, జనవరి 4, మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గురువారం ఎమ్మెల్యే శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలో స్థానిక కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబతో కలసి సుమారు 88 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా తెలంగాణ ప్రభుత్వంలోనే ఇప్పటి వరకు శేరిలింగంపల్లిలో కోట్లాది రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌యంసి ఇన్‌ఛార్జి డీఈ సంగప్ప, ఏఈ కనకయ్య, వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, నాయకులు ఉప్పలపాటి శ్రీకాంత్, గణేష్ ముదిరాజ్, శ్రీనివాస్, రాజుయాదవ్, వార్డు సభ్యులు దార్గుపల్లి నరేశ్, అంజమ్మ, ఇంద్ర, మీన, వసంత్‌కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

చందానగర్ డివిజన్‌లో శంకుస్థాపన....

చందానగర్ డివిజన్ సురక్ష హిల్స్‌లో హడ్కో నిధుల ద్వారా మంజురైన పైప్‌లైన్ పనులను శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చందానగర్ డివిజన్ కార్పొరేటర్ బొబ్బా నవతారెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ పనులు వెంటనే మొదలు పెట్టి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖర్జీ, దామోదర్ రెడ్డి, శ్రీకాంత్, కృష్ణరెడ్డి, పోచయ్య, ఆశ, సులోచన, మల్లేశ్‌యాదవ్, ప్రసాద్, జగదీష్, ప్రతాప్, రమేశ్, ముఖేష్, అరుణ, కనకరత్నం, సూర్యకళ, సురేఖ, గంగాధర్‌రావు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు శంకుస్థాపన

గచ్చిబౌలి, జనవరి, 4 మనం న్యూస్: గచ్చిబౌలి డివిజన్‌లోని నలగండ్ల గ్రామంలో విద్యుత్ 3ఫేజ్ స్తంభాల ఏర్పాటుకు స్థానిక కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవిచంద్ర, వార్డు మెంబర్ వసంత్‌కుమార్, అంజమ్మ, నరేష్, నాయకులు వీరేశంగౌడ్, యాదయ్య, మస్కురి శ్రీనివాస్ పాల్గొన్నారు.


శంకుస్థాపనలో పాల్గొన్న కార్పొరేటర్లు

నేడు ఎల్‌బీనగర్‌కు మంత్రి కేటీఆర్ రాక

వనస్థలిపురం, జనవరి 04, మనం న్యూస్ : మిషన్ భగీరథ కింద చేపడుతున్న రిజర్వాయర్‌లను ప్రారం భించేందుకు శుక్రవారం ఎల్‌బీనగర్ నియోజక వర్గానికి మంత్రి కల్వ కుంట్ల తారకరామారావు విచ్చేస్తున్నట్లు టీఆర్‌ఎస్ ఎల్‌బీనగర్ ఇంచార్జి ముద్ద గౌని రాంమోహన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్‌లో రూ.325 కోట్ల హడ్కో నిధులతో నిర్మించిన రిజర్వాయర్‌లు, ఓవర్‌హెడ్ ట్యాంకులను మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు.


ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రిజర్వాయర్ పైలాన్

గుండెపోటుతో విలేకరి మృతి

ఘట్‌కేసర్, జనవరి04, (మనంన్యూస్) : ఘట్‌కేసర్ సాక్షి రూరల్ రిపోర్టర్ బుధవారం విదుల్లో భాగంగా సేకరించిన కంటేకర్ శ్రీనివాస్ (48) వార్తలు ఎనిమిది గంటల సమయంలో రాస్తుండగా చాతిలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు చెప్పడంతో స్పందించిన కుటుంబ సభ్యులు ఉప్పల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా అంబులెన్స్‌లోనే మృతి చెందినట్లు డాక్టర్లు తెలుపడంతో మండలం లోని ఒక్కసారిగా విషాద చాయలు నెలకొన్నాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న గురువారం నిర్వహించిన అయన అంత్యక్రియలకు పలు వురు నాయకులు హజారు అయ్యారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ముందు సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యదర్శిలు, బిల్ కలెక్టర్‌లు దాదాపు ఐదు నిమిషాల పాటు మౌనం పాటించారు.


శ్రీనివాస్ (ఫైల్)

అంత్యక్రియల్లో పాల్గోన్న నాయకులు మేడ్చేల్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మేడ్చేల్ జిల్లా జర్నలిస్టు సంఘం యూనియన్(టీయూడబ్ల్యూజె), మాజీ మేడ్చేల్ ఎమ్మెల్యే కేఎల్ఆర్, ఎంపీపీ, జెడ్పిటీసిలు తదితరులు పాల్గోన్నారు.

ఓఆర్ఆర్‌పై కారు బోల్తా : ఇద్దరు మృతి

ఘట్‌కేసర్, జనవరి04, (మనం న్యూస్) : అవుటర్ రింగుపై నుండి కారు అదుపు తప్పి బోల్తా పడిన సంఘటన ఘట్‌కేసర్ పోలిస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... భువనగిరి వైపు నుండి హైదరాబాద్‌కు వస్తుండగా మార్గ మధ్యలో ఘట్‌కేసర్ ఓఆర్ ఆర్ సమీపం వద్దకు రాగానే కారు అదుపు తప్పి కారు బోల్తా కొట్టడంతో ఇందులో ఉన్న జమాలుద్దీన్(40) అక్కడికక్కడే మృతి చెందినట్లు, మరో ఇద్దరు తీవ్రంగ గాయాలపాలయ్యారు. ఇందులో ప్రమాదానికి గురైన వారు నల్లగొండ జిల్లా ప్రభుత్వ రెసిడెన్సియల్ స్కూల్‌ల్లో భిక్షమయ్య అనే వ్యక్తి ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. వీరు వ్యక్తి గత పనులపై హైదరాబాద్‌కు యశ్వస్విని(27) మనవరాలు ఉన్నారని కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



జీడిమెట్లలో వ్యక్తి ఆదృశ్యం

జీడిమెట్ల, జనవరి 4, మనం న్యూస్ : ఒక వ్యక్తి ఆదృశ్యమైన సంఘటన జీడిమెట్ల పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ రాంచందర్ కథనం ప్రకారం చింతల్ పరిధి చంద్ర నగర్‌కు చెందిన వరగంటి నాగభూషణం కొడుకు అరుణ్ కుమార్(30) వద్ద ఉంటున్నాడు. బుధవారం నాగభూషణం తీవ్ర అస్వస్థతకు గురవ్వటంతో కొడుకు చింతల్ అలీవ్స్ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకువెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చే తరుణంలో తాను వెనుక వస్తానని కొడుక్కి చెప్పిన నాగభూషణం తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



దినఫలం (జనవరి 5)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగంలో మీకు ప్రాధాన్యం పెరుగుతుంది. వేతనాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలి.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

వ్యాపారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉంది. ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. పైఅధికారుల నుంచి మాట పడే అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

పైఅధికారులు మీ మీద నమ్మకంతో మీకు కొన్ని ముఖ్యమైన పనులు అప్పగించే అవకాశం ఉంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో మార్పులు చేర్పులకు అవకాశం ఉంది. ఆరోగ్యం జాగ్రత్త. ఆదాయానికి లోటు ఉండదు. మీ సహాయం పొందిన బంధువులు ముఖం చాటేస్తారు. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమ వ్యవహారాలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

స్థాన చలనానికి, ప్రయాణాలకు అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలకు మాత్రం ఇది సమయం కాదు. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు అదుపు తప్పుతాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. కోర్టు కేసులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి. ప్రేమలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

సహచరులు, సన్నిహితుల నుంచి సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో కాస్తంత ఒత్తిడి తగ్గుతుంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆదాయం బాగానే ఉంటుంది.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, బంధువుల రాకపోకలతో ఖర్చులు పెరుగుతాయి. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధ అవసరం. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయానికేమీ లోటుండదు కానీ, ఖర్చులు మీద పడతాయి. ఉద్యోగం మారే సూచనలున్నాయి. బంధువులతో వాగ్వాదాలు తలెత్తుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2)

ఆర్థికంగా బాగానే ఉంటుంది. ప్రమోషన్ మీద బదిలీకి అవకాశం ఉంది. బంధువుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ప్రేమలక, పెళ్లి సంబంధాలకు సమయం అనుకూలంగా ఉంది. ఆదాయం తగ్గే అవకాశ o ఉంది. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. దూర ప్రయాణాలు సంభవం. వ్యాపారులకు బాగుంది.

సమస్యలపై దృష్టి సారించాలి

- ఎమ్మెల్సీ మైనంపల్లి

మేడ్చల్, జనవరి 4, మనం న్యూస్ : డివిజన్ లలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారంపై నాయకులు దృష్టి సారించాలని ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం టీఆర్ఎస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు ఎం.భాగ్యానంద్‌రావు ఆధ్వర్యంలో పలువురు ఎమ్మెల్సీను మర్యాద పూర్వకంగా కలిసి డివిజన్‌లో జరుగుతున్న అభివృ ద్ధి పనులు, ఇంకా అపరిష్కృతం కాని సమస్య లను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ మీ మీ పరిధిలో పలు కాలనీలు, బస్తీలలో నెలకొన్న ప్రజ లు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులకు లేదా స్థానిక కార్పొరేటర్ల దృష్టికి తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్సీని శాలువతో ఘనంగా సత్కరించారు. మైనంపల్లిను కలిసిన వారిలో టీఆర్ఎస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడగు ఎం. భాగ్యానంద్‌రావు, నాయకులు మహ్మద్ ఉస్మాన్, శ్రీనివాస్‌రెడ్డి, ఖలీముద్దీన్, సాధిక్, ఇబ్రహీమ్, అసీఫ్ తదితరులు ఉన్నారు.



మైనంపల్లిని సన్మానించిన భాగ్యానంద్‌రావు తదితరులు

అంధత్వాన్ని జయించిన గొప్ప వ్యక్తి బ్రెయిలీ

- మోనార్ దుర్గా ప్రసాద్

జవహర్‌నగర్, జనవరి 4, మనంన్యూస్: ఆశయంతో అంధ త్వాన్ని జయించిన గొప్ప వ్యక్తి బ్రెయిలీ అని తెలంగాణ వికలా ంగుల హక్కుల సాధన మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మోనార్ దుర్గా ప్రసాద్ అన్నారు. గురువారం జవహర్‌నగర్‌లో బ్రెయిలీ జయంతి ఉత్సవాల సందర్భ ంగా ఆయ న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రెయిలీ ఎంతో మంది అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహానీయుడు అని, అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహాన్ని జిల్లాలో ఏర్పా టు చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అర్హులైన దివ్యాంగులందరికి పింఛన్‌లు అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నేతి శ్రీధర్, పాండు యాదవ్, అమరేందర్, శ్రీధర్, వెంకటేష్, అల్లాజీ, రాజి రెడ్డి,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



బ్రెయిలీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

మత్స్యకారుల 2వమహాసభను

విజయవంతం చేయండి



ఆహ్వానం పలుకుతున్న లెల్లల బాలక్రిష్ణ

శంషాబాద్, జనవరి 5, మనం న్యూస్ : శంషా బాద్ పట్టణంలో జనవరి 5వ తేదిన జరుగబోయే రాష్ట్ర 2వ మత్స్యకారుల మహాసభకు రాష్ట్ర నలుములల నుండి వేలదిగా తరలిరావాలని ఆహ్వా నసంఘ అధ్యక్షులు యాటకారి సిద్దేశ్వర్ ముది రాజ్ పిలుపునిచ్చారు. నేడుజరుగబోయే కార్యక్ర మానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేశామని తెలుపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చెరువులు , కుంటలపై హక్కు మాకే కావాలని మరియు మత్స్యకారుల చట్టం తేవాలని ముదిరాజ్ సంఘాలు మరియు గంగాపుత్ర సంఘలు కలిసి తమ యొక్క హక్కులను పోరాడి సాధించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లల బాలక్రిష్ణ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్, మరియు మల్లేష్,ఆనంద్,అశోక్ మొదలగువారు ఉన్నారు.

రెడ్ మార్క్ ప్లాట్ల పరిష్కారం కోసమే రీ సర్వే

- నిజమైన లబ్దిదారులకు న్యాయం చేస్తాం
- మధ్య దళారులను ఆశ్రయించవద్దు
- కాప్రా తహశీల్దారు గౌతమ్‌కుమార్

జవహర్‌నగర్, జనవరి 4, మనంన్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే జవహర్‌నగర్ గ్రామ కంఠం పరిధిలోని రెడ్ మార్క్ ప్లాట్ల రీ సర్వే చేపట్టామని కాప్రా తహశీల్దారు గౌతమ్‌కుమార్ అన్నారు. గురువారం జవహర్‌నగర్ రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జవహర్‌నగర్ గ్రామంలో 318 ఎకరాలతో అప్పటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశా ల మేరకు గ్రామ కంఠాన్ని ఏర్పాటు చేశారని, గ్రామ కంఠం పరిధిలో ఖాళీ ప్రదేశాలను గుర్తించి ప్రజా అవసరాల కోసం వినియోగించాలనే ఉద్దేశ్యంతో 249 ప్లాట్లను రెడ్ మార్క్‌గా గుర్తించారు. తదనంతరం గ్రామంలోని ఆ స్థలాలకు సంబందించిన యజమానులు వాటిలో నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు, తహసీల్దార్ కార్యాలయంలో పలు దరఖా స్తులు చేసుకున్నరు. ఇప్పటి వరకు 127 మంది దరఖాస్తులు చేసుకున్నారని, వాటిని పరిశీలించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తిరిగి రెడ్ మార్క్ ప్లాట్లను రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులకు అందచేస్తామని, అదే విధంగా గ్రామ కంఠం పరిధిలో విలువైన ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం ప్రారంభించిన రీసర్వే మొదటి విడుతగా ఈనెల 10వ తేది వరకు కొనసాగుతుందని,రెడ్ మార్క్ ప్లాట్లకు సంబం ధించిన యజమానులు వాటికి సంబంధించిన పత్రాలతో సర్వే అధికారులకు సహకరిం చాలన్నారు. 58,59 జీఓలకు సంబంధించి ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడిన అనంతరం దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



ఎమ్మార్వో గౌతమ్‌కుమార్

ప్రారంభమైన రెడ్ మార్క్ ప్లాట్ల రీ సర్వే

గ్రామ కంఠం పరిధిలోని రెడ్ మార్క్ ప్లాట్ల రీ- సర్వేను రెవెన్యూ అధికారులు గురువారం ప్రారంభించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి ఆదేశాల మేరకు జవహర్‌నగర్ గ్రామ కంఠం పరిధిలో ఖాళీ స్థలాలను సర్వే చేస్తున్నట్లు కాప్రా తహసీల్దారు గౌతకుమార్ తెలిపారు. గ్రామ కంఠం పరిధిలో 249 రెడ్ మార్క్ ప్లాట్లను గతంలో ఏర్పాటు చేయగా ప్రజల నుంచి వచ్చిన పలు వినతుల కారణంగా రెండో సారి సర్వే చేసి నిజమైన లబ్దిదారులకు అందించేందుకు నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందచేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. గురువారం సీపీఐ కాలనీలో ప్రారంభమైన సర్వే ఈ నెల 10వ తేది వరకు కొనసాగుతుందని తెలిపారు. గతంలో జరిగిన పొరపాట్లు తలెత్తకుండా ప్రణాళికా బద్దంగా ఈసర్వే కార్యక్రమాన్ని కొనసాగిస్తామని గౌతమ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖర్, వీఆర్ఓలు వెంకటేష్, ఆనంద్, స్వాతి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



సర్వే నిర్వహిస్తున్న ఎమ్మార్వో, రెవెన్యూ సిబ్బంది

అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలి

● కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య

మౌలాలిహెచ్‌బీకాలనీ,జనవరి 4, మనం న్యూస్ : టీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య గురువారం వార్డు ఆఫీసులో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి కార్పొరేటర్ మాటాడతూ డివిజన్‌లో ఇప్పటికే వివిధ విభాగాల తరుపున బాధ్యతలను చేపట్టిన అధ్యక్ష, కార్యదర్శులు,కమిటీల నాయకులు క్రియాశీలకంగా పని చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు చేరే విధంగా ప్రజల్లో ఉంటూ చురుగ్గా పని చేయాలని సూచించారు. అలాగే ప్రతి సెక్షన్ నుండి ప్రజల వద్దకు వెళ్లి వారి ప్రధానమైన సమస్యలు ఏమిటో తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అప్పుడే ప్రజలు మిమ్మలను ప్రజా నాయకులుగా గుర్తిస్తారని చెప్పారు. రాబోయే ఎన్నికల నాటికి డివిజన్‌లో టీఆర్ఎస్ పార్టీని బలో పేతం చేయాలని, వివిధ రంగాల నాయ కులు, కార్య కర్తలు సమ న్వయంతో పని చేయా లని పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ సాధన కోసం ఉద్యమంలో పని చేసిన కార్య కర్తలను విస్మరించకుండా కలుపు కుని పోవాలన్నారు. పార్టీలో ఆర్థికంగా చితికి పోయిన కుటుంబాలను శాయశక్తులా ఆదుకో వడంపై దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రావణ్‌కుమార్‌గౌడ్, వజంరిప్రవీణ్,శోభాగౌడ్, అలి వేలు, రమేష్, సోములు, శేఖర్, కష్ణవేణి, భా గ్యమ్మ, లక్ష్మీ, కొమరమ్మ, హనుమంతురెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా విభాగం అధ్యక్షులు, కార్యదర్శులు, వార్డు, ఏరి యా కమిటీల సభ్యులు, టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులు, ఎస్సీ సెల్, బీసీ, మహిళా కమిటీల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య

గ్రామాభివృద్ధే లక్ష్యం



లాల్‌గడిమలక్‌పేటలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

శామీర్‌పేట, జనవరి 04, మనంన్యూస్ : గ్రామాభివృద్దే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామని సర్పంచ్ వెంకటేశ్ అన్నారు. గురువారం శామీర్‌పేట మండలం లాల్‌గడిమలక్‌పేట గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు కలసిరావాలని అన్నారు. స్వచ్ఛభారత్ రిక్షాల్లోనే చెత్తను వేయాలని వివరించారు. బస్టాప్ వద్ద ఉన్న హైమాస్ట్ లైట్ల దిమ్మెతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, దానిని మధ్యలోంచి తొలగించాలని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగదీశ్వర్, కార్యదర్శి కేదారేశ్వర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భరత్‌నగర్‌లో సమస్యల పరిష్కారానికి బీజేపీ కృషి

● తుడిమెళ్ల మల్లి కార్జున్



భరత్‌నగర్‌లో పర్యటించిన బీజేపీ నాయకులు

అల్వాల్, జనవరి 4, మనం న్యూస్ : అల్వాల్ సర్కిల్ పరిధిలోని కౌకూర్ భరత్‌నగర్‌లో సమస్యల పరిష్కారంలో అధికారులు ఘోరంగా విఫలమైనారని బీజేపీ నేత తుడిమెళ్ల మల్లికార్జున్ విమర్శించారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ, రోడ్డు తదితర సదుపాయాలు నోచుకోక పోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా ఈ ప్రాంతానికి బస్సు సౌకర్యం లేక స్థానిక ప్రజలు అనేక ఇబ్బదులు ఎదుర్కొంటున్నా వీరి గోడు పట్టించుకునే నాథుడే లేడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో గత ఏడాది క్రితం పర్యటనకు వచ్చిన కార్పొరేటర్ కూడా పట్టించుకోక పోవడం శోచనీయమని, కనీసం రోడ్డు మరమ్మత్తులు చేయించి బస్సు సౌకర్యం కల్పిస్తానని ప్రకటించిన డివిజన్ కార్పొరేటర్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఈ పాదయాత్రలో స్థానికులు తమ దృష్టికి తీసకు వచ్చిన సమస్యలను ఎమ్మెల్సీ రాంచందర్‌రావు దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి బీజేపీ కృషి చేస్తుందని స్థానికులకుబరోసా ఇచ్చారు. ఈ పాదయాత్రలో నాయకులు యానం హరిబాబు, సాయిగౌడ్,సత్యనారాయణ, అలకుంట్ల శ్రీనివాస్, గోపి, అయ్యప్ప, రాజు, సునిత, జానకీ, పోచమ్మ, సుధా, నారాయణమ్మ, మంతా, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

మేడ్చల్ ప్రతినిది, జనవరి 3, మనం న్యూస్ : సావిత్రిబాయ్‌పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు టి వై సత్యప్రసాద్, ఈసిఐఎల్ కార్యదర్శి దుర్గా ప్రసాద్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సావిత్రిబాయ్‌పూలే 187 వ జయంతిని పురస్కరించుకొని ఈసిఐఎల్‌లో మేడ్చల్ జిల్లా ఏబీవీపీ విద్యార్థి, ఏబీవీపీ యువజన సమాఖ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి కేక్‌కట్ చేయించి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... సావిత్రిబాయ్‌పూలే పీడిత ప్రజల అభ్యున్నతికి ఎన లేని కృషి చేసిందని అన్నారు. ఆమె భర్త జ్యోతిరావు పూలే ఆశయాలకు మార్గదర్శకురాలని కొనియాడారు. సంప్రదాయ వాదుల అభిప్రాయాలను ఎదిరించడం జరిగిందని చెప్పారు. మన దేశంలో మహిళా ఉపాధ్యాయురాలు కావడంతో మహిళా ఉపాధ్యాయురాలు దినోత్సవం జరుపుకున్నామంటే ఇది ఆమె గొప్పదనమన్నారు. 1890లో ప్లేగు వ్యాధి బారిన పడిన పిల్లల కోసం ఆమె ఎన్నో వైద్యశిబిరాలు నిర్వహించారని అన్నారు ఆనాటి కాలంలోనే విద్యా ప్రధానం చేసినందుకుగాను , , సమాజ హితం కోసం ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ఆమెకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమె జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోనే విధంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సుమతి, అర్చన, మానస, మహేష్, ఏవైఎఫ్ఐ నాయకుడు రజని, భవిత, శాంతి, సృజన తదితరులు పాల్గొన్నారు.



సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

జిల్లా కలెక్టర్‌కు నాగారం సర్పంచ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న చంద్రారెడ్డి


మేడ్చెల్ ప్రతినిధి, జనవరి 4, మనం న్యూస్ : నూతన సంవత్సరం పురస్కరించుకొని నాగారం సర్పంచ్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మేడ్చల్ కలెక్టర్ ఎంవీరెడ్డిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగారం సర్పంచ్ చంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందచే స్తున్న కలెక్టర్ ఎంవీరెడ్డి కృషి,చొరవ,పట్టుదల ప్రశంసనీయమన్నారు. మేడ్చల్ జిల్లా ఏర్పడి సంవత్సర కాలంలో ఎన్నో కోట్లాది రూపాయలు రప్పించి జిల్లా సమగ్రాభివృద్ధికి ఎన లేని కృషి చేస్తున్న కలెక్టర్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర మండలం రాహుల్‌రెడ్డితో పలువురు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

హరితహారం మొక్కలకు విముక్తి

● పాలకుల పరుగులు

● అధికారుల ఉరుకులు

● కనిపించని మొక్కలు



మొక్కలు తీసేసిన దృశ్యం

మనం ఎఫెక్ట్

శామీర్‌పేట, జనవరి 04, మనంన్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన హరితహారం మొక్కలు వృదాగా పడి ఉండడంతో ''పెట్టకుండా ఎండుతున్న హరితహారం మొక్కలు'' అన్న కథనానికి పాలకులు, అధికారులు స్పందించారు. శామీర్‌పేట మండలం లాల్‌గడిమలక్‌పేట గ్రామ పరిధిలోని జనగరాయి వద్ద వృదాగా పడివున్న హరితహారం మొక్కలు కనిపించడం లేదు. ఆ ప్రాంతమంతా ఎంతో చూడచక్కగా చదును చేశారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వ ఆశయాలకు అనుగునంగా పాలకులు హరితహారం మొక్కలను పెంచుతారేమో వేచి చూడాలి.



ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావును గురువారం మల్కాజిగిరి కార్పొరేటర్ నెరిగొండ జగదీష్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మైనంపల్లికి పూలబోకే అందించి శాలువతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షు దతెలిపారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఎస్.జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.

- (మేడ్చల్ ప్రతినిధి, న్యూస్)



హెచ్ బీకాలనీ డివిజన్ ఆంధ్రాబ్యాంక్ ముందు ఉన్న జీహెచ్ఎంసీ స్థలంలో ఇండోర్ స్టేడియం నిర్మించడానికి గురువారం కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కాప్రా సర్కిల్ ఏసీపీ మిచెల్, టీపీఎస్ యమునాలతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. దీనికి సంబంధించి జీహెచ్ఎంసీ నుండి అనుమతి మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్,శ్రావణ్‌కుమార్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు కష్ణవేణి, వార్డు సభ్యురాలు అలి వేలు తదితరులు పాల్గొన్నారు.

-మౌలాలి హెచ్‌బీకాలనీ, మనం న్యూస్

నల్లచెరువు సుందరీకరణ పనుల పరిశీలన



నల్లచెరువు పనులను పరిశీలిస్తున్న జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి, జనవరి 4, మనం న్యూస్ : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని నల్ల చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చేపట్టిన పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ ఏఈ శివప్రకాష్‌తో కలిసి వాకింగ్ ట్రాక్ పనులను పర్యవేక్షించిన ఆయన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నర్సింగరావు, రమేష్, యాదగిరి పాల్గొన్నారు.

వాహనదారుల సౌకర్యం కోసం చర్యలు



రోడ్డుపై గుంతను పూడ్పిస్తున్న కాండూరి నరేంద్రాచార్య

బాలానగర్, జనవరి 4, మనం న్యూస్ : బాలానగర్ డివిజన్ పరిధిలో వాహనదారుల సౌకర్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు స్థానిక కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడ ప్రధాన రహదారిపై అకస్మాత్తుగా పెద్ద గుంత ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న కాండూరి వెంటనే అక్కడకు చేరుకుని వాహనాల రాకపోకలను మళ్లించారు. యుద్ధప్రాతిపదికన రోడ్డుపై ఏర్పడిన గుంతను మున్సిపల్ సిబ్బందితో పూడ్పించారు.

సావిత్రిబాయిపూలే సేవలు చిరస్మరణీయం



సమావేశంలో మాట్లాడుతున్న బాలబుచ్చమ్మ

జీడిమెట్ల, జనవరి 4, మనం న్యూస్ : సావిత్రిబాయిపూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాలబుచ్చమ్మ అన్నారు. సూరారం డివిజన్ ఐద్వా కమిటీ అధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను చదివించే సమయంలో చాలా ఇబ్బందులకు గురయిందన్నారు. మహిళలను ఏకం చేయడం కోసం చదువు నేర్పిన ఘనత అమెదన్నారు. కార్యక్రమంలో ఐద్వా సూరారం డివిజన్ అధ్యక్షురాలు జమున, కార్యదర్శి లక్ష్మి, స్వరూప, విజయ, ఇందిర, ఉపాధ్యాయులు యాదయ్య, రామచంద్రయ్య, టిమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్, పి.అంజయ్య, వీరేష్ పాల్గొన్నారు.

వాటర్ వెండింగ్ మిషన్స్ కోసం మేయర్‌కు వినతి

కెపిహెచ్‌బికాలనీ, జనవరి 4, మనం న్యూస్: బాలాజీనగర్ డివిజన్ పరిధిలో మినరల్ వాటర్ వెండింగ్ మిషన్స్ ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ కావ్యహరీష్‌రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం ఆమె గ్రేటర్ హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లోని టెంపుల్ బస్టాప్, కెపిహెచ్‌బికాలనీ మెయిన్‌రోడ్డు, సర్కిల్ కార్యాలయం, కూకట్‌పల్లి డిగ్రీ కాలేజీ, బాటా షోరూమ్, మూసాపేట మెయిన్‌రోడ్డులో వెండిగ్ మిషన్స్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. కెపిహెచ్‌బికాలనీ రెమెడీ ఆసుపత్రి ఎదురుగా సర్వీసు రోడ్డులో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గ్రేటర్‌లో రెండో అతి పెద్ద డివిజన్‌ని స్వచ్ఛ హైదరాబాద్‌లో భాగంగా తీర్చిదిద్దటం కోసం సహకరించాలని ఆమె మేయర్‌ని కోరారు. వార్డు కమిటీ సభ్యులు పట్లోళ్ల సాయినాథ్‌రెడ్డి, తులజారాం పాల్గొన్నారు.

కెపిహెచ్‌బి రెండో రోడ్డులో పర్యటన

కెపిహెచ్‌బికాలనీ రెండో రోడ్డులో గురువారం కార్పొరేటర్ కావ్యహరీష్‌రెడ్డి వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యటించారు. ఇక్కడ తాగునీటిలో డ్రైనేజీ నీరు కలిసి వస్తుందని స్థానికుల ఫిర్యాదు మేరకు పర్యటించిన ఆమె సమస్యను అధికారులకు వివరించి వెంటనే పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మూడో రోడ్డులో అపార్ట్‌మెంట్‌లోకి డ్రైనేజీ నీరు వస్తుందని తెలుసుకుని అక్కడకు వెళ్లి సమస్యను పరిష్కరించారు. అనంతరం రెండు, మూడు రోడ్ల మధ్యలోని పార్కు స్థలాన్ని పరిశీలించి త్వరలో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వార్డు కమిటీ సభ్యులు సాయినాథ్‌రెడ్డి, తులసిరెడ్డి, ఏరియా కమిటీ సభ్యులు సాంబయ్య, రాజిరెడ్డి, శ్రీమన్నారాయణ, జె.నారాయణ, కోటేశ్వరరావు, తోట రమేష్, సురేందర్‌రెడ్డి, గోపాల్, ఉపేందర్, సుబ్బారెడ్డి, నరసింహారావు, టి.సాంబయ్య పాల్గొన్నారు.



మేయర్ రామ్మోహన్‌కి వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ కావ్య

కార్మికుల సమస్యల పరిష్కారానికి మజ్దూర్ మోర్చా కృషి

కూకట్‌పల్లి, డిసెంబర్ 4, మనం న్యూస్ : కూకట్‌పల్లి బిజెపి కార్యాలయంలో బిజెపి మజ్దూర్ మోర్చా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా బిజెపి అధ్యక్షుడు మాధవరం కాంతారావు, మజ్దూర్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడంలో బిజెపి మజ్దూర్ మోర్చా ముందుంటుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి కార్మికుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. దేశంలో అటల్‌పెన్షన్ వంటి పథకాలతో నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో కార్మికులను బిజెపికి చేరువ చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకర్‌రావు, జిల్లా కార్యదర్శి సురేందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రవి కుమార్‌గౌడ్, కో కన్వీనర్ తూము వేణుగోపాల్ నాయకులు శ్రీధర్, లక్ష్మణ్, మల్లేష్, రాజుగౌడ్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంతారావు

15 లోపు భూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియను పూర్తి చేయాలి

- కలెక్టర్ ఎంవీరెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 4, మనం న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియను ఈనెల 15 వ తేది లోపు పూర్తి చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో తహసీల్దార్లు, ఆర్‌డీఓలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.... పని తీరును మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఒత్తిడిలకు అతీతంగా వ్యవహరించలని, జిల్లాలో జరిగిన సంఘటనలు,సమాచారం, ముందస్తుగా వీఆర్‌ఓలు, తహసీల్ధార్‌ల నుండి తనకు అందాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి రెవెన్యూ ఉద్యోగులపై సరైన మానటరింగ్ లేదంటూ తహసీల్ధారులు, ఆర్‌డీఓల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ లేఅవుట్‌లు, అక్రమ ఇసుక , మట్టి తవ్వకాలు , రవాణాపై స్పందించని వీఆర్‌ఓలు, ఆర్‌ఐలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. రెండు పడక గదుల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందనే స్పష్టత దరఖాస్తుదారులకు కల్పించాలన్నారు. వక్ఫ్ భూములు, భూదాన భూములు, దేవాదాయ భూములపై సంబంధిత అధికారులతో సంయుక్త తనిఖీలు జరిపి నిర్ధారించాలన్నారు. రెవెన్యూ కోర్టు కేసుల పరిష్కారంలో జ్యుడిషియల్ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. రెవెన్యూ కోర్టు కేసులను వేగంగా పరిష్కరించుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ ఉద్యోగులు తమ ప్రధాన విధులను విస్మరించరాదన్నారు. ఆక్రమణలో ఉన్న సీలింగ్ సర్ ప్లస్ ల్యాండ్స్ క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్ల నిలుపుదలకు చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవి రెడ్డి

బాలానగర్‌లో అయ్యప్పస్వామి మహా పడిపూజ

బాలానగర్, జనవరి 4, మనం న్యూస్ : అత్యంత నిష్ఠనియమాలతో అయ్యప్ప స్వాములు చేసే పూజా కార్యక్రమాలు ఎంతో పవిత్రతను సంతరించుకుంటాయని, అటువంటి కార్యక్రమాలకు హాజరు కావడం ఆ భగవంతుని సంకల్పమని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. గురువారం బాలానగర్‌లోని ఈసేవ వద్ద అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుకు సిద్ధంగా ఉన్న భారీ అంబారీని పూలమాల వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎలిజాల యాదగిరి గురుస్వామి, తెరాస సీనియర్ నాయకులు కనీస వేతనాల బోర్డు మాజీ చైర్మన్ సదానందంగౌడ్, బాబా, దారం సతీష్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే గాంధీ

కూకట్‌పల్లి, జనవరి 4, మనం న్యూస్ : ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి, వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలోని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు గురువారం ఆయన చెక్కులను పంపిణీ చేశారు. కార్పొరేటర్లు లక్ష్మీబాయి, దొడ్ల వెంకటేష్‌గౌడ్ సమక్షంలో తన నివాసంలో లబ్ధిదారులకు అల్పాహార విందు ఏర్పాటు చేసి అనంతరం ఎమ్మెల్యే దాదాపు 50 మందికి చెక్కులు అందజేశారు. ప్రభుత్వం షాదీముబారక్, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ. 51 వేల నుంచి రూ. 75,116 రూపాయలకు పెంచటం అభినందనీయమన్నారు. పేదలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు సంజీవరెడ్డి, చంద్రకాంత్ నాయినేని, ఉప్పలపాటి శ్రీకాంత్, అక్తర్, జోగిపేట బాలరాజ్, చంద్రారెడ్డి, వెంకట్‌రావు, కార్తీక్‌రావు, కాశీనాథ్ యాదవ్, పోతుల రాజేందర్, భద్రయ్య, వెంకటస్వామి సాగర్, రాము, శంకర్, వెంకటేష్, కాంతి, లక్ష్మి, అనురాధ, విజయలక్ష్మి, అంజలి పాల్గొన్నారు.

ఉత్తమ సోషల్ వర్కర్‌కి ఎమ్మెల్యే అభినందన

ప్రథమ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలే జయంతిని పురస్కరించు కుని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సావిత్రిబాయిపూలే ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ కు చెందిన మీనంపల్లి ఉమకు ఉత్తమ సోషల్ వర్కర్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఉమను ఘనంగా సత్కరించారు. నిస్వార్థంగా సమాజానికి సేవ చేయటం అభినందనీయమన్నారు. సేవ చేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. టీఆర్ ఎస్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధిపై సమీక్షా సమావేశం

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సుమారు రూ.2.27 కోట్ల వ్యయంతో చేపట్టిన పార్కుల అభివృద్ధిపై గురువారం స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతిష్టాత్మంగా చేపట్టిన పార్కుల అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చిలోగా అన్ని పార్కుల పనులను పూర్తి చేయాలని సూచించారు. డివిజన్లలోని ఖాళీ స్థలాలు, చెరువులు, కుంటల పరిసర ప్రాంతాలను సుందరీకరించటం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమలో ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజేంద్రకుమార్, ఎఫ్‌ఆర్‌ఓ సయ్యద్ మొయిజుద్దీన్, విక్రమ్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న గాంధీ



ఉమను అభినందిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లిలో... నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేస్తానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీద్ బండ కళాజ్యోతి రోడ్డులో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దుర్గం వీరేశంగౌడ్, రక్తపు దశరథ్‌గౌడ్, లింగంగౌడ్, విజయ్, సాయి పృధ్వీ, కాలనీ అధ్యక్షుడు జానకిరామారావు, శ్రీనివాస్‌రావు, దినేష్, సుధాకర్, రాజు, స్వరూపరెడ్డి, డీఈ రాజ్‌కుమార్, వర్క్ ఇన్స్‌స్పెక్టర్ మహేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రాజుకు శుభాకాంక్షల వెల్లువ







ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకి శుభాకాంక్షలు తెలుపుతున్న తూము, పండాల, శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కూకట్‌పల్లి, జనవరి 4, మనం న్యూస్ : రంగారెడ్డి జిల్లా శాసనమండలి సభ్యుడు శంభీపూర్ రాజుకి మూసాపేట కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. టి.మనోజ్, తూము నిఖిల్, క్రాంతి, ప్రీతమ్ పాల్గొన్నారు.

తెలంగాణ యువజన విభాగం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింగయాదవ్ శంభీపూర్ రాజుకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొ రేటర్లు మాట్లాడుతూ శంభీపూర్ రాజు నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు.

బాలానగర్‌లో... రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకి గురువారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజుపటేల్, పురు షోత్తం, సాయినాథ్‌గౌడ్, సురేందర్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఫతేనగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు గురువారం స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ చెక్కులు పంపిణీ చేశారు. శ్రీని వాస్‌రెడ్డి, సాయినాథ్‌గౌడ్, వెంకటేశ్వర నాయుడు పాల్గొన్నారు.

మియాపూర్‌లో.... రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదినాన్ని పురస్కరిం చుకుని టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మువ్వా సత్యనారాయణ, మియాపూర్ కార్పొరేటర్ మేకా రమేష్, గంగాధర్‌రావు గురువారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కుత్బుల్లాపూర్‌లో... రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు పుట్టిన రోజు వేడుకలు ఆయన నివాసంలో గురువారం ఘనంగా జరిగాయి. జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళి ఎమ్మెల్సీకి గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్‌ఎస్ నాయకులు ఎత్తరి మారయ్య, వార్డు కమిటీ సభ్యులు పాపుల్‌గౌడ్, గణేష్, శ్రీనివాస్, మహమూద్, మహేందర్, ఇందిరాగౌడ్, సువర్ణ, సీతమ్మ, లక్ష్మీనాయక్ పాల్గొన్నారు.



దేవేందర్‌నగర్ టిఆర్‌ఎస్ నాయకులు హుస్సేన్ ఆధ్వర్యంలో . టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్య దర్శి షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు షేక్ అబీద్, హనీఫా, తుకారాం పాల్గొన్నారు.



అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల పరిశీలన



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న సబీహాబేగం

కూకట్‌పల్లి, జనవరి 4, మనం న్యూస్ : అల్లాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియనగర్‌లో రూ. 9.60 లక్షల వ్యయంతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ సబీహాబేగం సందర్శించారు. డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం చేపట్టిన పనులను సక్రమంగా పూర్తి చేయాలని ఆమె సూచించారు. అభివృద్ధి పనుల్లో స్థానికులు భాగస్వాములు కావాలని కోరారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కోండం శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, లక్ష్మి, ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

డ్రైనేజి సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్



డ్రైనేజి సమస్యను పరిశీలిస్తున్న దొడ్ల

కూకట్‌పల్లి, జనవరి 4, మనం న్యూస్ : ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పిజెఆర్‌నగర్‌లో డ్రైనేజీ పొంగిపొర్లుతుందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. శానిటేషన్ అధికారులకు ఫోన్ చేసి ఎయిర్‌టెక్ మిషన్‌తో సమస్య పరిష్కారానికి కృషి చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, నాయకులు శివరాజ్, వెంకటేష్, జన్నయ్య పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం టీమాస్ పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న యాదయ్య

జీడిమెట్ల, జనవరి 4, మనం న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి కోసం టిమాస్ పోరాటం చేస్తుందని టిమాస్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఓ.యాదయ్య పేర్కొన్నారు. గురువారం చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో టిమాస్ డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాయ మాటాలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, పేదలకు ఇస్తున్న రేషన్ సరుకులను ఆపేయడం సిగ్గుచేటని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లింగస్వామి, లక్ష్మి, జి.అశోక్, యం.అంజన్న, సిహెచ్.చంద్రమౌళి, యేసు, అనంద్ పాల్గొన్నారు.

భారతదేశంలో మొదటి చమురు బావి ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జాగ్రఫీ

1. గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) సింగ్‌భమ్ - జార్ఖండ్
2) బైలదిల్ల - చత్తీస్‌గఢ్
3) కియోంజహార్ - పశ్చిమ బెంగాల్
4) కుద్రేముఖ్ - కర్ణాటక

2. భారతదేశంలో అధికంగా లభించే ముడి ఇనుప ఖనిజం ఏది?
1) హెమటైట్ 2) మాగ్నటైట్
3) లియోనైట్ 4) సిడోరైట్

3. ఆంధ్రప్రదేశ్‌లోని అగ్నిగుండాల దేనికి ప్రసిద్ధి?
1) మాంగనీసు 2) రాగి
3) బాక్సైట్ 4) గ్రాఫైట్

4. బ్యాటరీల తయారీలో ఉపయోగించే ఖనిజం?
1) సీసం 2) రాగి
3) మాంగనీస్ 4) రాతినార

5. భారత్ నుంచి ఇనుప ఖనిజాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశం ఏది?
1) యూఎస్ఏ 2) ఇంగ్లండ్
3) దక్షిణాఫ్రికా 4) జపాన్

6. ఏ ఖనిజం నుంచి అల్యూమినియం తయారుచేస్తారు?
1) మాంగనీస్ 2) బాక్సైట్
3) క్రోమైట్ 4) ముగ్గురాయి

7. బాక్సైట్ గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి?

గనులు	రాష్ట్రం
i. కెమ్మన గండి	a) ఒడిశా
ii. కలహండి	b) మధ్యప్రదేశ్
iii. కొల్హాపూర్	c) కర్ణాటక
iv. కాట్ని	d) మహారాష్ట్ర

1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-a, iii-b, iv-d
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

8. సెరామిక్ వస్తువుల తయారీలో ఉపయోగించే ముడి సరుకు?
1) అభ్రకం 2) గ్రానైట్
3) ఫెల్డ్‌స్పార్ 4) బెరైటీస్

9. వైద్య అవసరాల కోసం ఉపయోగించే ఖనిజం?
1) ఫెల్డ్‌స్పార్ 2) మాంగనీస్
3) సున్నపురాయి 4) బెరైటీస్

10. బాక్సైట్ నిల్వలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
1) జార్ఖండ్ 2) ఒడిశా
3) మధ్యప్రదేశ్ 4) గుజరాత్

11. కిందివాటిలో విద్యుత్ నిరోధకం ఏది?
1) అభ్రకం 2) అల్యూమినియం
3) రాగి 4) వెండి

12. బైలదిల్ల దేనికి ప్రసిద్ధి?
1) రాగి 2) బొగ్గు
3) ఇనుము 4) బాక్సైట్

13. మండి దేనికి ప్రసిద్ధి?
1) జిప్సం 2) రాతి ఉప్పు
3) కియోనైట్ 4) ఫాస్ఫేట్

14. జిప్సంను అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం ఏది?
1) జార్ఖండ్ 2) చత్తీస్‌గఢ్
3) ఒడిశా 4) రాజస్థాన్

15. భారత్‌లో జిర్కోనియం లభించే ప్రాంతం?
1) విశాఖ తీరం 2) కేరళ తీరం
3) ముంబై తీరం 4) గుజరాత్ తీరం

16. థోరియం ఏ ఖనిజం నుంచి లభిస్తుంది?
1) యురేనియం 2) టిటానియం
3) జిర్కోనియం 4) మోనజైట్

17. భారతదేశంలో మొదటి చమురు బావి ఏది?
1) నహార్ కాటియా 2) అంకాలేశ్వర్
3) దిగ్బాయ్ 4) నవగావ్

18. ఖేత్రి గనులు దేనికి ప్రసిద్ధి?
1) రాగి 2) బాక్సైట్
3) బంగారం 4) అభ్రకం

19. కిందివాటిలో సరికాని జత ఏది?
1) నహార్ కాటియా - అసోం
2) జ్వాలాముఖి - గుజరాత్
3) మిడ్నాపూర్ - పశ్చిమ బెంగాల్
4) లాప్‌టంగ్ పుంగ్ - అరుణాచల్‌ప్రదేశ్

20. ఆంధ్రప్రదేశ్‌లోని ముక్కాముల ఇసుక దిబ్బల్లో లభించే ఖనిజం ఏది?
1) థోరియం 2) జిర్కోనియం
3) యురేనియం 4) ఇల్మనైట్

21. పిచ్‌బ్లెండ్ ముడి ఖనిజం నుంచి లభించేది?
1) జిర్కోనియం 2) యురేనియం
3) థోరియం 4) టెటానియం

22. యురేనియం లభించే జాదుగూడ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) బిహార్ 2) రాజస్థాన్
3) మధ్యప్రదేశ్ 4) జార్ఖండ్

23. చమురుశుద్ధి కర్మాగారాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) కొయలీ - గుజరాత్
2) బోంగైగావ్ - అసోం
3) బదౌని - జార్ఖండ్
4) హల్దియా - పశ్చిమ బెంగాల్

24. చమురు లభించే ప్రాంతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) రుద్రసాగర్ - ఒడిశా
2) అంకాలేశ్వర్ - గుజరాత్
3) మొరాన్ - అసోం
4) నారీమనం - తమిళనాడు

25. మానవుడు ఉపయోగించిన తొలి లోహం ఏది?
1) వెండి 2) జింక్
3) రాగి 4) సీసం

26. లిగ్నైట్ రకపు బొగ్గు నిల్వలకు ప్రసిద్ధి చెందిన గనులు ఏవి?
1) రాణీగంజ్ 2) కొత్తగూడెం
3) ఝరియా 4) నైవేలీ

27. బొగ్గు గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) ఝరియా - జార్ఖండ్
2) రాణీగంజ్ - పశ్చిమబెంగాల్
3) తాల్చేర్ - ఛత్తీస్‌గఢ్
4) పెంచ్ లోయ - మధ్యప్రదేశ్

28. దేశంలో మొదటి బొగ్గు గని ఏది?
1) రాణీగంజ్ 2) ఝరియా
3) తాల్చేర్ 4) డాల్టన్‌గంజ్

29. దేశంలో అతిపెద్ద బొగ్గు గని ఏది?
1) కోర్బా 2) డార్జిలింగ్
3) ఝరియా 4) సింగ్రౌలి

30. మనదేశంలో ఎక్కువగా లభించే బొగ్గు రకం ఏది?
1) లిగ్నైట్ కోల్
2) బిట్యుమినస్ కోల్
3) ఆంత్రసైట్ కోల్ 4) పీట్

31. కోలార్, హట్టి గనులు దేనికి ప్రసిద్ధి చెందినవి?
1) వజ్రాలు 2) రాగి
3) వెండి 4) బంగారం

32. పెన్సిల్ తయారీలో దేన్ని ఉపయోగిస్తారు?
1) గ్రానైట్ 2) గ్రాఫైట్
3) ఫాస్ఫేట్ 4) డోలమైట్

33. థోరియం ఎక్కువగా లభించే రాష్ట్రం ఏది?
1) ఒడిశా 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) మహారాష్ట్ర

34. ద్రవ బంగారం అని దేన్ని పిలుస్తారు?
1) పెట్రోలియం 2) ప్లాటినం
3) పైరైన్ 4) థోరియం

35. కిందివాటిలో గోండ్వానా బొగ్గు గనులు ఉన్న రాష్ట్రమేది?
1) తమిళనాడు 2) మధ్యప్రదేశ్
3) మేఘాలయ 4) హి మాచల్‌ప్రదేశ్

36. ఉదయ్‌పూర్ జిల్లాలోని జావర్ గనులు దేనికి ప్రసిద్ధి చెందినవి?
1) సీసం 2) బాక్సైట్
3) జింక్ 4) బంగారం

37. మధ్యప్రదేశ్‌లోని పన్నా దేనికి ప్రసిద్ధి?
1) వజ్రాలు 2) ఇల్మనైట్
3) బాక్సైట్ 4) డోలమైట్

38. భంటిండా చమురు శుద్ధి కర్మాగారం ఉన్న రాష్ట్రం?
1) అసోం 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) పంజాబ్

39. చమురుశుద్ధి కర్మాగారాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) జామ్‌నగర్ - గుజరాత్
2) నుమాల్‌గిరి - కేరళ
3) పానిపట్ - హరియాణా
4) బినా - మధ్యప్రదేశ్

40. కిందివాటిలో కియోంజహార్ మాంగనీస్ గనులు ఉన్న రాష్ట్రం?
1) ఒడిశా 2) జార్ఖండ్
3) పశ్చిమబెంగాల్ 4) బిహార్

41. స్టెయిన్‌లెస్ స్టీల్ తయారీలో దేన్ని ఉపయోగిస్తారు?
1) డోలమైట్ 2) క్రోమైట్
3) అల్యూమినియం 4) జింక్

42. కిందివాటిలో అణు ఖనిజం కానిది ఏది?
1) జిర్కోనియం 2) ఇల్మనైట్
3) బొగ్గు 4) టిటానియం

43. కిందివాటిలో అలోహ ఖనిజం కానిది ఏది?
1) మాంగనీస్ 2) మైకా
3) ముగ్గురాయి 4) రాతినార

44. కిందివాటిలో మెరిసే ఖనిజం ఏది?
1) సున్నపురాయి 2) నికెల్
3) టంగ్‌స్టన్ 4) మైకా

45. అత్యంత నాణ్యమైన బొగ్గు ఏది?
1) ఆంత్రసైట్ 2) బిట్యుమినస్
3) లిగ్నైట్ 4) పీట్

46. బ్రౌన్‌కోల్ అని దేన్ని పిలుస్తారు?
1) బిట్యుమినస్ 2) పీట్
3) లిగ్నైట్ 4) ఆంత్రసైట్

47. బంగారం ఏ శిలల్లో లభిస్తుంది?
1) అవక్షేప శిలలు 2) బసాల్ట్ శిలలు
3) క్వార్ట్జ్ శిలలు 4) నీస్ శిలలు

48. కాంబె చమురు క్షేత్రాలు ఉన్న రాష్ట్రం?
1) అసోం 2) మహారాష్ట్ర
3) ఒడిశా 4) గుజరాత్

49. కిందివాటిలో రాతినార అని దేన్ని పిలుస్తారు?
1) జనపనార 2) సున్నపురాయి
3) ఆస్‌బెస్టాస్ 4) డోలమైట్

50. ఇనుప గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి.

గనులు	రాష్ట్రం
i. సేలం	a) మహారాష్ట్ర
ii. కోజికోడ్	b) తమిళనాడు
iii. కెమ్మన్‌గండి	c) కేరళ
iv. రత్నగిరి	d) కర్ణాటక

1) i-a, ii-d, iii-b, iv-c
2) i-c, ii-d, iii-b, iv-a
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-b, ii-c, iii-d, iv-a

51. ఇనుప ఖనిజ గనులకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) మయూర్‌భంజ్ - ఒడిశా
2) చిత్రదుర్గ్ - కర్ణాటక
3) సుందర్‌గఢ్ - పశ్చిమబెంగాల్
4) చంద్రాపూర్ - మహారాష్ట్ర

52. భాండారా క్రోమైట్ గని ఉన్న రాష్ట్రం?
1) కర్ణాటక 2) బిహార్
3) ఒడిశా 4) మహారాష్ట్ర

53. బొగ్గు గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి.

బొగ్గు గనులు	రాష్ట్రం
i. చంద్రలోయ	a) మేఘాలయ
ii. మాకుమ్	b) ఉత్తరప్రదేశ్
iii. ధర్మగిరి	c) హిమాచల్‌ప్రదేశ్
iv. నామ్‌చిక్	d) అసోం

1) i-b, ii-a, iii-d, iv-c
2) i-b, ii-d, iii-a, iv-c
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-c, ii-a, iii-d, iv-b

54. చమురు లభించే మూమ్‌భాగ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) త్రిపుర 2) అసోం
3) గుజరాత్ 4) మహారాష్ట్ర

55. కిందివాటిలో పశ్చిమ బెంగాల్‌కు చెందని బొగ్గు గని ఏది?
1) డార్జిలింగ్ 2) బుర్ద్వాన్
3) హజారీబాగ్ 4) పురులియా

56. కోసంబ చమురు లభించే ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) త్రిపుర 4) అసోం

57. వార్ధా లోయ ఏ ఖనిజానికి ప్రసిద్ధి చెందింది?
1) జింక్ 2) బొగ్గు
3) రాగి 4) అభ్రకం

58. కిందివాటిలో ఒడిశాకు చెందని బొగ్గు గని?
1) చిరిమిరి 2) సుందర్‌గఢ్
3) సంబల్‌పూర్ 4) హిమగిరి

59. హీరా, పోన్న చమురు బావులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
1) అసోం 2) పశ్చిమ బెంగాల్
3) అరుణాచల్‌ప్రదేశ్
4) మహారాష్ట్ర

60. డేగనా ప్రాంతం ఏ ఖనిజానికి ప్రసిద్ధి చెందింది?
1) బొగ్గు 2) చమురు
3) టంగ్‌స్టన్ 4) నికెల్

సమాధానాలు

1) 3; 2) 1; 3) 2; 4) 3;
5) 4; 6) 2; 7) 3; 8) 3;
9) 4; 10) 2; 11) 1; 12) 3;
13) 2; 14) 4; 15) 2; 16) 4;
17) 3; 18) 1; 19) 2; 20) 4;
21) 2; 22) 4; 23) 3; 24) 1;
25) 3; 26) 4; 27) 3; 28) 1;
29) 3; 30) 2; 31) 4; 32) 2;
33) 3; 34 1; 35) 2; 36) 3;
37) 1; 38) 4; 39) 2; 40) 1;
41) 2; 42) 3; 43) 1; 44) 4;
45) 1; 46) 3; 47) 3; 48) 4;
49) 3; 50) 4; 51) 3; 52) 4;
53) 3; 54) 1; 55) 3; 56) 2;
57) 2; 58) 1; 59) 4; 60) 3.

మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?

1. కిందివారిలో మండల పరిషత్ సమావేశాల్లో పాల్గొనే అధికారం ఉండి, ఓటు హక్కు లేని వారెవరు?
   1) ఎన్నికైన సభ్యులు
   2) కోఆప్టెడ్ సభ్యులు
   3) మండలానికి చెందిన రాజ్యసభ సభ్యులు
   4) మండలానికి చెందిన సర్పంచ్‌లు
2. పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నియంత్రిస్తుంది?
   1) సిబ్బంది నియామకం
   2) అకౌంట్ల తనిఖీ
   3) నిధుల మంజూరు 4) పైవన్నీ
3. స్థానిక స్వపరిపాలనను ఒక రాష్ట్ర అంశంగా ఏ చట్టంలో పేర్కొన్నారు?
   1) మింటో మార్లే చట్టం - 1909
   2) మాంటేగ్ - చెమ్స్‌ఫర్డ్ చట్టం - 1919
   3) భారత ప్రభుత్వ చట్టం - 1935
   4) భారత స్వాతంత్ర్య చట్టం - 1947
4. ప్రస్తుత పంచాయతీరాజ్ వ్యవస్థకు మూలం?
   1) అశోక్ మెహతా కమిటీ
   2) బల్వంతరాయ్ మెహతా కమిటీ
   3) వసంతరావ్ నాయక్ కమిటీ
   4) రాజమన్నార్ కమిటీ
5. కిందివాటిలో పంచాయతీరాజ్ చట్టం - 1992కి సంబంధించిన అంశం ఏది?
   1) వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ప్రాథమిక విద్య, సామాజిక అడవులు లాంటి అనేక అంశాలు చేర్చారు
   2) నిర్దేశించిన సమయంలో అన్ని స్థానాలకు తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన
   3) పంచాయతీల్లోని స్థానాల్లో మూడింట ఒక వంతు మహిళలకు కేటాయింపు
   4) పంచాయతీ సభ్యుల్లో క్రమశిక్షణ, జవాబుదారీతనం తీసుకురావడానికి వారికి జీతం ఇవ్వడం
6. జతపరచండి
   జాబితా-1
   i) సామాజికాభివృద్ధి పథకం
   ii) జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం
   iii) పంచాయతీరాజ్ వ్యవస్థ
   iv) నూతన పంచాయతీరాజ్ వ్యవస్థ
   జాబితా - 2
   a. 1959 అక్టోబర్ 2
   b. 1993 ఏప్రిల్ 24
   c. 1952 అక్టోబర్ 2
   d. 1953 అక్టోబర్ 2
   1) a-iv, b-iii, c-ii, d-i
   2) a-iii, b-iv, c-i, d-ii
   3) a-ii, b-iii, c-iv, d-i
   4) a-iii, b-i, c-iv, d-ii
7. భారతదేశంలో స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది?
   1) భారత రాజ్యాంగం ప్రకారం స్థానిక ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థలో ఒక స్వతంత్ర స్థాయిని కలిగి ఉండటం
   2) స్థానిక ప్రభుత్వ సంస్థల్లో 33 శాతం సీట్లు మహిళలకు కేటాయించారు
   3) స్థానిక సంస్థలకు ఆర్థిక వనరులను ఒక కమిషన్ కేటాయిస్తుంది
   4) స్థానిక సంస్థల ఎన్నికలను ఒక కమిషన్ నిర్వహిస్తుంది
8. పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి కిందివాటిలో అశోక్ మెహతా కమిటీ సిఫారసు కానిది ఏది?
   1) పంచాయతీరాజ్‌లో రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా పాల్గొనడం
   2) రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ
   3) రాజ్యాంగపరమైన రక్షణ
   4) జిల్లా పరిషత్‌లకు పరిమిత అభివృద్ధి కార్యక్రమ విధులు
9. పెసా చట్టం - 1996ను ఎవరి సిఫారసుల మేరకు రూపొందించారు?
   1) దిలీప్‌సింగ్ భూరియా
   2) దంత్‌వాలా 3) వివిస్ రమాదేవి
   4) ఎం.టి.రాజు
10. జిల్లా ప్రణాళికా కమిటీ గురించి ఏ రాజ్యాంగ ప్రకరణలో పేర్కొన్నారు?
   1) 243 (ఎ) 2) 243 (జెడ్ బి)
   3) 243 (జెడ్ సి) 4) 243 (జెడ్ డి)
11. కిందివాటిలో సరైన జత ఏది?
   ఎ) అశోక్ మెహతా కమిటీ - రెండంచెల వ్యవస్థ
   బి) ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ - న్యాయ పంచాయతీలు
   సి) హన్మంతరావు కమిటీ - జిల్లా ప్రణాళిక
   డి) దంత్‌వాలా కమిటీ - బ్లాక్ లెవల్ ప్రణాళిక
   1) ఎ, బి 2) సి, డి
   3) ఎ, బి, సి, డి 4) పైవేవీకావు
12. పంచాయతీల పనితీరు బలహీనపడటానికి కారణం?
   1) నిర్ణీత కాలానికి సక్రమంగా ఎన్నికలు నిర్వహించకపోవడం
   2) విధులను సక్రమంగా నిర్వహించకపోవడం
   3) అవసరమైన విధులు, నిధులను అధికారులకు ఇవ్వకపోవడం
   4) పైవన్నీ
13. గ్రామసభకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
   1) 1994లో ప్రకరణ 243 (ఎ) పంచాయతీ చట్టం సెక్షన్ 6 ప్రకారం ఏర్పాటు
   2) ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది
   3) గ్రామ పంచాయతీ గ్రామసభకు జవాబుదారీగా ఉంటుంది
   4) పైవన్నీ సరైనవే
14. కిందివాటిలో గ్రామపంచాయతీ తప్పనిసరి విధి ఏది?
   1) గ్రామ పారిశుధ్య నిర్వహణ
   2) జనన, మరణాల నమోదు
   3) స్మశాన వాటికల నిర్వహణ
   4) పైవన్నీ
15. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పొందుపరిచిన అధికరణలోని లేని అంశం ఏది?
   1) మూడంచెల పంచాయతీ వ్యవస్థ
   2) కుల పంచాయతీల స్థాపన
   3) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల వారికి స్థానాల్లో రిజర్వేషన్
   4) రాష్ట్ర ఎన్నికల సంఘాల స్థాపన
16. పంచాయతీరాజ్‌పై అశోక్‌మెహతా కమిటీని నియమించినప్పుడు భారత ప్రధాని ఎవరు?
   1) ఇందిరాగాంధీ 2) మొరార్జీ దేశాయ్
   3) చౌదరి చరణ్‌సింగ్ 4) వీపీ సింగ్
17. 1964లో భారతదేశంలో నెలకొల్పిన తొలి పట్టణాభివృద్ధి సంస్థ ఏది?
   1) ఢిల్లీ 2) బాంబే
   3) మద్రాస్ 4) హైదరాబాద్
18. కిందివాటిలో గ్రామపంచాయతీ అధికారం ఏది?
   1) పన్నులు విధించడం, ఖర్చు చేయడం
   2) శాంతిభద్రతలను కాపాడటం
   3) ప్రభుత్వం నుంచి గ్రాంటులు పొందే అధికారం ఉంది
   4) ప్రభుత్వం అనుమతి పొందిన విధంగా పన్నులు, ఫీజుల వసూళ్లు, ఖర్చు చేయడం



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

పాలిటీ

19. చట్ట ప్రకారం క్రమం తప్పకుండా గ్రామ పంచాయతీలను ఎవరు ఆడిట్ చేస్తారు?
   1) భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
   2) స్టేట్ ఆడిట్ సంచాలకులు
   3) అకౌంటెంట్ జనరల్
   4) ట్రెజరీలు, లెక్కల సంచాలకులు
20. గాంధీజీ అధికార వికేంద్రీకరణకు మద్దతు తెలపడానికి కారణం?
   1) వికేంద్రీకరణ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడం
   2) భారతదేశంలో గతంలో అధికార వికేంద్రీకరణ ఉంది
   3) వికేంద్రీకరణ పారిశ్రామిక ప్రగతికి దారితీస్తుంది
   4) వికేంద్రీకరణ మతతత్వ పోకడలను నివారిస్తుంది
21. కిందివాటిలో గ్రామ పంచాయతీ విధించి, వసూలు చేసే పన్ను ఏది?
   1) ఆదాయ పన్ను 2) అమ్మకం పన్ను
   3) వృత్తి పన్ను 4) ఇంటి పన్ను
22. మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?
   1) కార్యనిర్వాహక విభాగం
   2) చర్చా విభాగం 3) న్యాయ విభాగం
   4) అర్ధ న్యాయ విభాగం
23. సర్పంచ్‌ను ఏ విధంగా తొలగిస్తారు?
   1) అవిశ్వాస తీర్మానం
   2) మండల పరిషత్ తీర్మానం
   3) గ్రామసభ తీర్మానం
   4) జిల్లా కలెక్టర్ ఆదేశం
24. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కిందివాటిలో తొలిసారిగా ఏ స్థానిక ప్రభుత్వ వ్యవస్థను అమలు చేశాయి?
   1) మండల వ్యవస్థ
   2) పంచాయతీరాజ్ వ్యవస్థ
   3) మున్సిపల్ వ్యవస్థ 4) పైవన్నీ
25. నోటిఫైడ్ ఏరియా కమిటీ స్థాపన?
   1) రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా తన గెజిట్‌లో ప్రకటించాలి
   2) మున్సిపల్ కమిషనర్ ఆమోదం తప్పనిసరి
   3) జిల్లా కలెక్టర్ ఆమోదం తప్పనిసరి
   4) పైవేవీకాదు
26. జిల్లా పరిషత్.. అభివృద్ధి పనులతోపాటు కిందివాటిలో దేనికి కూడా బాధ్యత వహిస్తుంది?
   1) నియంత్రణ పనులు
   2) సాధారణ నిర్వర్తిత పనులు
   3) పై రెండూ 4) పైవేవీ కాదు
27. బల్వంతరాయ్ మెహతా కమిటీని దేని పనితీరును అధ్యయనం చేయడానికి నియమించారు?
   1) ప్రజాస్వామ్య వికేంద్రీకరణ
   2) పంచాయతీరాజ్ వ్యవస్థ
   3) గ్రామీణాభివృద్ధి పాలన
   4) సమాజాభివృద్ధి కార్యక్రమం
28. కిందివాటిలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు జరిగిన ప్రయత్నం ఏది?
   1) సమాజాభివృద్ధి కార్యక్రమం
   2) జాతీయ విస్తరణ సేవ
   3) పంచాయతీరాజ్ వ్యవస్థ 4) పైవన్నీ
29. గ్రామసభకు గ్రామపంచాయతీ సభ్యులను రీకాల్ చేసే అధికారాన్ని ఇచ్చిన రాష్ట్రం?
   1) పశ్చిమ బెంగాల్ 2) మధ్యప్రదేశ్
   3) కర్ణాటక 4) ఒడిశా
30. పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటు?
   1) రాష్ట్ర శాసనసభ రూపొందించిన చట్టం ద్వారా
   2) పార్లమెంటు రూపొందించిన చట్టం ద్వారా
   3) ప్రభుత్వ కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా
   4) భారత రాజ్యాంగం ద్వారా
31. 73, 74వ రాజ్యాంగ సవరణల ఉమ్మడి లక్షణాలు ఏవి?
   1) ఎస్సీ, ఎస్టీ, స్త్రీలకు తప్పనిసరి రిజర్వేషన్లు, బీసీలకు ఐచ్ఛిక రిజర్వేషన్లు
   2) స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు. రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య ఆదాయ పంపిణీ సూచనకు రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు
   3) జమ్ముకశ్మీర్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం, మణిపూర్‌లోని కొండ ప్రాంతాలకు, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాకు, నిబంధన 244లోని షెడ్యూల్డ్ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు ఈ సవరణలు వర్తించవు
   4) పైవన్నీ
32. కిందివాటిలో సరైంది ఏది?
   1) పంచాయతీరాజ్ సంస్థలను స్ఫూర్తిమంతంగా, స్వయంపోషకత్వంగా, స్వావలంబనతో రూపొందించాలని సర్కారియా సంఘం పేర్కొంది. దేశానికి అవసరమయ్యే పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేయాలని ఈ కమిటీ సిఫారసు చేసింది.
   2) 1988లో పి.కె.తుంగన్ నాయకత్వంలో రాజీవ్‌గాంధీ ఒక పార్లమెంటరీ ఉప సంఘాన్ని నియమించారు
   3) జిల్లా ప్రణాళికల రూపకల్పనలో అనుసరించిన పాలనా రాజకీయ వ్యవస్థ ఏర్పాటును సూచించాలని ఆ ఉప సంఘాన్ని కోరారు
   4) పైవన్నీ సరైనవే
33. కిందివాటిలో సరైంది ఏది?
   1) మౌర్యుల కాలంలో గ్రామాధికారిని గ్రామణ్ అని 10 గ్రామాలను పరిపాలించే గ్రామాధికారిని దశగ్రామణ్ అని పిలిచేవారు
   2) చోళుల పరిపాలన కాలంలో స్థానిక పాలన పటిష్ఠంగా ఉన్నట్లు మొదటి పరాంతకుడు వేసిన ఉత్తర మేరూర్ శాసనం తెలియజేస్తోంది
   3) రాయల్ కమిషన్ సిఫారసుల మేరకు 1909 మింటో - మార్లే సంస్కరణల చట్టం ప్రకారం స్థానిక సంస్థలకు ప్రతినిధులను ఎన్నుకునే విధానం వచ్చింది
   4) పైవన్నీ సరైనవే
34. అశోక్ మెహతా కమిటీకి సంబంధించి కింది వాటిలో సరైంది?
   1) 1977 డిసెంబర్‌లో అప్పటి జనతా ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను సమీక్షించడానికి అశోక్ మెహతా కమిటీని నియమించింది. ఈ కమిటీ 132 సిఫారసులతో 1978 ఆగస్టులో నివేదికను సమర్పించింది.
   2) మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ స్థానంలో రెండంచెల పంచాయతీని ఏర్పాటు చేయాలి. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్, 15000-20,000 జనాభా ఉన్న గ్రామాలను మండల పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి
   3) రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను రద్దు చేస్తే ఆరు నెలల్లోపు ఎన్నికలు నిర్వహించాలి. అశోక్ మెహతా కమిటీ సూచన మేరకు మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం కర్ణాటక, రెండో స్థానం ఆంధ్రప్రదేశ్
   4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4;	2) 4;	3) 3;	4) 2;
5) 4;	6) 2;	7) 1;	8) 4;
9) 1;	10) 4;	11) 3;	12) 4;
13) 4;	14) 4;	15) 2;	16) 2;
17) 1;	18) 4;	19) 2;	20) 1;
21) 4;	22) 2;	23) 4;	24) 2;
25) 1;	26) 3;	27) 4;	28) 4;
29) 2;	30) 1;	31) 4;	32) 4;
33) 4;	34) 4.		

ప్రవేశాలు

ఎన్‌పీటీఐ - నాగ్‌పూర్‌లో పీజీడీసీ కోర్సు

నేషనల్ పవర్ ప్లాంట్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్ - (ఎన్‌పీటీఐ) - నాగ్‌పూర్.. ఏడాది వ్యవధి ఉన్న పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సు (థర్మల్ పవర్ ప్లాంట్ ఇంజినీరింగ్) కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అర్హత: మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (ఈఈఈ)/పవర్ ఇంజినీరింగ్‌లో బీటెక్/బీఈ లేదా తత్సమానం. ఆయా కోర్సులు ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులే.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ఎన్‌పీటీఐ నాగ్‌పూర్ పేరిట నాగ్‌పూర్‌లో చెల్లేలా తీసిన రూ.1500 డీడీతోపాటు దరఖాస్తు ప్రింటవుట్‌ను 'ద ప్రిన్సిపాల్ డైరెక్టర్, నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్), సౌత్ అంబజారి రోడ్, గోపాల్ నగర్, నాగ్‌పూర్-440022'కు పంపాలి.

ముఖ్య తేదీలు

ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు: మే 11, 2018 నుంచి జూన్ 10, 2018 వరకు

ప్రవేశపరీక్ష: జులై 3, 2018

వెబ్‌సైట్: w

టీఆర్ఎస్ సమావేశానికి తరలిన శ్రేణులు

తాండూరుటౌన్,జనవరి 4(మనం న్యూస్): పట్టణంలోని మంతట్టి పాండయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన టిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి పలు వార్డుల నుంచి టిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. టిఆర్ఎస్ నాయకులు రఘు, కౌన్సిలర్ ఉష ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ప్రజలను సమావేశానికి తరలివెళ్లారు. అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, టిఆర్ఎస్ శ్రేణులు రావడంతో ప్రాంగణం కిక్కిరిసి పోయింది.

శివ స్వాముల మహా పూజ


భోజనం చేస్తున్న శివస్వాములు

బషిరాబాద్ జనవరి 4 మనం న్యూస్: మండల పరిధిలోని నవన్గ గ్రామము దగ్గర శివలయము మందిరములో గురువారం నాడు మండలానికి చెందిన శివ భక్తులు శివమాలలు దరించారు. గురువారం నుండి శివస్వాముల 41 రోజుల వరకు శివ నామస్మరణలో భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అంతే కాకుండా కొంత మంది శివస్మరములు 21 రోజు శివ భక్తులు శివ మాలలు దరించి నామస్మరణముతో శివరాత్రి వరకు శివ స్వాములు పూజా కార్యక్రమం నిర్వహిస్తారు.

కోట్‌పల్లిలో సీసీరోడ్డు పనులను ప్రారంభం


రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్

కోట్‌పల్లి జనవరి 4 మనం న్యూస్: కోట్‌పల్లి మండల కేంద్రంలోని 1వ వార్డ్‌లో 20 మీటర్ల పోడవు గల రెండు సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ నిర్మల మల్లేశం ప్రారంభించారు. దీనికి గల నిధులను గ్రామ పంచాయతి క్రింద సుమారు 2 లక్షల రూపాయలను ఖర్చు పెట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా 1వ వార్డు లోని చిన్న చిన్న రోడ్డు మరమ్మత్తులను చేపడుతామని చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల మల్లేశం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఈ సిసి రోడ్డు పనులను నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణం వలన 1వ వార్డ్‌లోని ప్రజల రాకపోకలకు, వాహనదారులకు సలభం అవుతుందని చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణాలను చేపట్టడం వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ కమిటి అధ్యాక్షులు మల్లేశం, వార్డ్ మెంబర్‌లు మరియు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన ఎండిఓ


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎండిఓ

కుల్కచర్ల జనవరి 4 మనం న్యూస్: మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ పంచాయతి మండల ప్రాథమికోన్నత పాఠశాలను ఎండిఓ తారిక్ అన్వర్ అకస్మిక తనికి చేశారు. పాఠశాలలో ఉన్న సమస్యలను పాఠశాల ప్రదానోపాధ్యాయులు రవిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న బోజనం సక్రమంగా అందే విధంగా చూడాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయ తిని సందర్శించారు. గ్రామ పంచాయతి రికార్డ్‌లను పరిశీలి ంచారు. గ్రామం లోని కనీస అవసరాలపై దృష్టి పెట్టాలని గ్రామ పంచా యతి కార్యద ర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తాండూరును రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచింది
- మంత్రి మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరుటౌన్,జనవరి 4(మనం న్యూస్): తాండూరు పట్టణంలోని మంతట్టి పాండయ్య ఫంక్షన్ హాల్‌లో గురువారం టిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి హాజరైనారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దేశానికి ఆదర్శంగా నిలిచేవిధంగా వేల కోట్లతో సాగుతున్నాయని అన్నారు. తాండూరు ఔటర్ రింగు రోడ్డు, వికారాబాదు- తాండూరు డబుల్‌రోడ్డు, మిషన్ భగీరథలను సకాలంలో పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ తర్వాత గ్రామ గ్రామాన పర్యటించనున్నట్లు మంత్రిస్పష్టం చేశారు. కేవలం ఎన్నికల సమయంలో వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. రైతు సమన్వయ కమిటీలు ప్రభుత్వం అందించే పెట్టు బడులని సకాలంలో అందరికీ అందేలా చూడడం జరుగుతుందని, తాండూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చి దిద్దుతామని అన్నారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్యాద కృష్ణమూర్తి మాట్లాడుతూ తాండూరు జిల్లా ఆసుపత్రిలో అత్యవసర చికిత్స విభాగాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని వివరించారు. ఆసుపత్రిలో రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి గంగా ధర్‌గౌడ్, ఎంఐడిసి చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి, విద్య మౌళిక సదుపాయాలు సంస్థ చైర్మన్ నాగేందర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు కే.పురుసోత్తంరావు, ఎంపిపి కోస్గి లక్ష్మమ్మ, నాయకులు ముస్తఫా, నారాయణరెడ్డి, కౌన్సిలర్లు విజయలక్ష్మీ, పరిమళ, నాయకులు అజయ్‌ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి

తాండూరుటౌన్,జనవరి 4(మనం న్యూస్): తాండూరు పట్టణంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ రవాణా వ్యవస్థను పటిష్టంచేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి గంగాధర్, సీనియర్ నేత కృష్ణమూర్తి, నాయకులు ముస్తఫాపటల్, నాగేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ సునీతాసంపత్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

మహిళలపై వేధింపులను అరికట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరావు

వికారాబాద్ ప్రతినిది జనవరి 4 మనం న్యూస్: మహిళలపై జరుగుతున్న శారీరక, మానసిక, లైంగిక హింసలను అరికట్టేందుకు ఎన్నో చట్టాలు వచ్చాయని, ఇట్టి చట్టాలను సరిగా అమలు చేస్తే హింసను అరికట్టవచ్చని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మెన్ డా.త్రిపురాన వెంకటరత్నం తెలియజేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ బవనములో నిర్వహించిన మహిళా చట్టాలు- అవగాహన సదస్సు 2 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నేటి వరకు మహిళల రక్షణ కొరకు ఎన్నో చట్టాలు వచ్చాయని, 2013లో నిర్భయ చట్టం ప్రస్తుతం ముమ్మారు చట్టం కూడా రూపొందించబోతున్నారని తెలిపారు. ఎన్ని చట్టాలు వచ్చిన మహిళలలో అవగాహన లేక, సరిగా వినియోగించుకోలేక పోతున్నారని తెలిపారు. వరకట్నం నిషేద చట్టం, ఆస్థిలో సమాన హక్కు చట్టం అమలు కావడం లేదని తెలిపారు. అంతేగాక మహిళలు సాంఘీక, ఆర్థిక, రాజకీయాలలో సాధికారిత సిద్ధించాలన్నారు. బాల్య వివాహాలు నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పోలీస్ అధికారులు ఏవైన ఫిర్యాదులు వచ్చిన ఎడల వెంటనే స్పందించి చట్టపరంగా చర్యలు చేపడితే వీటిని నిరోదించవచ్చన్నారు. కొత్తగా పెళ్లి జరిగిన వారం 30 రోజుల లోపు కుల, మతాలకు అతీతంగా రిజిష్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ సంధర్బంగా గృహ హింస, అత్యాచారాలు, వరకట్న వేధింపులు తదితర అంశాలపై చిత్ర ప్రదర్శన ద్వారా మహిళలకు అవగాహన కల్పించాలన్నారు.

అవగాహన లేక దాడులు

మహిళలకు చట్టాలపై అవగాహన లేక దాడులకు గురవుతూ మౌనంగా భరిస్తున్నారని తెలిపారు. 19వ శతాబ్దం నుండి నేటి వరకు ఎన్నో చట్టాలు వచ్చాయని, కాని అవగాహన లేక చటాలు నిరుపయోగమవుతున్నాయని తెలిపారు. మహిళలందరు ఈ రెండు రోజుల అవగాహన కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించు కోవాలన్నారు. అలాగే వారి వారి గ్రామాలలో చట్టాల పట్ల ఇతర మహిళలకు అంగాహన కల్పిం చుకోవాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు వరకట్నం తీసుకోకుండా అవగాహన కల్పించి సహకరించాలన్నారు. బాల్య వివాహాలు బృన హత్యలు జరగకుండా చూడాలని మహిళలకు సూచించారు. – **జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి**

జిల్లా ఎస్పి అన్నపూర్ణ మాట్లాడుతూ ...

జిల్లాలో చిన్నపిల్లలపై లైంగిక దాడులు, వేధింపుల సంబంధించి 450 కేసులు గుర్తించి చర్యలు చేపట్టడం జరిగిందని, సంబంధితులకు నష్టపరిహారం కూడా చెల్లించడం జరిగిందన్నారు. బాల్య వివాహాలను సంబంధిత రెవెన్యూ, లేబర్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖల వారు కలిసి అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో భరోసా అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని దీనికి రాష్ట్ర రావాణా శాఖ మంత్రి మరియు పూర్వపు జిల్లా కలెక్టర్ 35 లక్షల రూపాయలు కేటాయింయడం జరిగిందన్నారు. బాధిత మహిళలకు సంబంధించిన స్టేట్‌మెంట్లు, మెడికల్ చెకప్‌లు ఇతర అన్ని సమస్యలు ఇక్కడ పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా చేపట్టిన విషయాలను వివరించారు. అలాగే జిల్లాలో షీ-టీం ద్వారా మహిళలకు భద్రత కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సంజీవరావు, డిడబ్లుఓ జ్యోత్స్న, యంపిడిఓ సత్తయ్య, హైకోర్ట్ అడ్వకేట్ విజేత, జెడ్‌పిటిసీ ముక్తార్ షరీఫ్, యంపిపి భాగ్యలక్ష్మి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు ఇందిర తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో టిఆర్ఎస్ ప్లెక్సీలపై మౌనమేలా.?

- కమిషనర్‌ను నిలదీసిన పట్టణ బీజేపీ నేతలు


కమిషనర్‌ను కలిసిన బీజేపీ నేతలు

తాండూరుటౌన్,జనవరి 4(మనం న్యూస్): తాండూరు పట్టణంలో ప్లెక్సీలు ఏర్పాటును నిషేదిస్తున్నట్లు కమిషనర్ బోగేశ్వర్లు ప్రకటించిన విషయం విదితమే. ఇదిలావుండగా, నిషేదం విదిస్తే అందరికీ వర్తింపచేయాలని, ఒక పార్టీకి ఒక విధంగా, మరోక పార్టీకి మరోలా చూడడం పట్ల తాండూరు బిజెపి నాయకులు కమిషనర్‌ను నిలదీశారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో టిఆర్ఎస్‌పార్టీ ప్లెక్సీలను తొలగించకుండా ఉండడం పట్ల బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ప్లెక్సీలపై వివరణ ఇవ్వాలని బిజెపి నాయకులు కమిషనర్‌ను కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, కన్వీనర్ పూజారి పాండు, పట్టణ అధ్యక్షులు భద్రేశ్వర్ తదితర నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మేడ్చేల్ ప్రతినిధి, జనవరి 4, మనం న్యూస్ :నూతన సంవత్సరాన్ని పురస్కరించకుని మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేయడానికి దమ్మాయిగూడ ఉప సర్పంచ్ కార్తీక్‌గౌడ్ ఆధ్వర్యంలో పంచాయతీ ప రజా ప్రతినిధులు ఎమ్మెల్యే నివాసానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలందజేసి శాలువతో సన్మానం చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కార్తీక్‌గౌడ్ మాట్లాడు తూ మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నాయకత్వంలో ఎంతో వేగం గా అభివృద్ధి జరుగు తుంద న్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో తిరిగి గులాభీ జెండా ఎగుర వేసేం దుకు మనమంతా సైనికు ల్లాగా పని చేయాలని ఆయ న పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో మేడ్చేల్ నియోజకవర్గం టీఆర్ఎస్‌వీ ప్రదాన కార్యదర్శి దుర్గం వేణు గౌడ్, వార్డు సభ్యులు సంపన బోలు హరి నర్సిం హ్మాగౌడ్, కిరణ్‌గుప్తా, ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, కందా డి వనజారెడ్డి, ఎడ్ల దుర్గ సంతోష్, టీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి నాగపురి భాస్కర్, నరేష్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న దమ్మాయిగూడ ఉప సర్పంచ్ కార్తీక్‌గౌడ్



దమ్మాయిగూడ ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు

దమ్మాయిగూడ ప్రజా ప్రతినిధులు

దమ్మాయిగూడ గ్రామ ప్రగతి,సంక్షేమం కోసం కృషి చేస్తున్నాని మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. దమ్మాయిగూడలోని ఎంపీటీసీలు మాదాసు ప్రశాంత్, వార్డు సభ్యులు ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వనజారెడ్డిలు నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి పూల బోకేతో శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో నియోజకవకర్గం ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అనుకున్న పనులన్ని నిర్విఘ్నంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలేకు ఘన నివాళులు



సావిత్రి బాయ్ పూలే జయంతి నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 4, మనం న్యూస్ : సావిత్రి బాయి పూలే 187 వజయంతి వేడుకులను బుధవారం రాత్రి మల్కాజిగిరి చౌరస్తాలో సీపీఎం కే వీపీ ఎప్‌ల సంయుక్త ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేసి ఆమె చిత్ర పటానికి పూల మాల లు వేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు. సీపీఎం, కేవీఎస్‌లు సీనియర్ నాయకులు కృపాసాగర్, నారాయణ రెడ్డి, మీనా కుమారిలు మాట్లాడుతూ.... సావిత్రి బాయి పూలే అనాడే అసమానాతలు, కుల వివక్ష త, మహిళల పట్ల చూపు తున్న వివక్షతపై పోరాడ రని అన్నారు. తాను చదువు కోవడంతో పాటు సమా జంలో మహిళలకు విద్య ఎంతో అవసరమని గుర్తించారని తెఇపారు. సావిత్రి బాయ్‌పూలే నాడే ఉపాధ్యాయురాలుగా మారి మహిళావిద్యాభివద్ధి కోసం ఎంతో పోరాడారని ఆమె పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. నేడు మహిళలు చదువుతు న్నారంటే ఆ రోజుల్లో ఆమె చేసిన పోరాట ఫలితమేన ని పేర్కొన్నారు. 150 ఏళ్ల క్రితం బాలికలు విద్య నేర్చుకోవడానికి అవకాశం లేదని, మహిళలు చదువుకో వడాన్ని నిషేదించారని పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

పెద్దెముల్ జనవరి 4 మనం న్యూస్: పెద్దెముల్ మండలంలోని తట్టెపల్లి గ్రామానికి చెందిన మహా దేవ్ అనారోగ్యంతో చనిపోయాడు తమ కుటు ంబాన్ని ఆదుకో వాలని వారి కుటుం బీకులు మంత్రిని కోరడం జరిగిం ది. సీఎం సహాయ నిధి కింది 60 వేల రూపాయలు చెక్కు మంత్రి మహెందర్ రెడ్డి అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దెముల్ టీఆర్ఎస్ పార్టి అధ్యాక్షులు కోహీర్ శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా చెక్కును అందజేయడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి మరియు ఎంపిటీసి లక్ష్మణ్ పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న మంత్రి

తాండూర్ మండల పరిదిలోని కోట్‌బాస్‌పల్లి గ్రామంలో తాండూర్ మండల పరిషత్ మాజీ ఎంపీపీ స్వర్గీయ గొట్టిగ మహిపాల్ రెడ్డి సతీమణీ గోట్టిగ వెంకటమ్మ



మొదటి వర్దంతి కార్యక్రమంలో వెంకటమ్మ కుమార్తె మాజి మంత్రి సబితా రెడ్డి రాజకీయ పక్షాలకు నివాళి అర్పించారు

- తాండూర్ రూరల్ మనం న్యూస్

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైంది



సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కుల్కచర్ల జనవరి 4 మనం న్యూస్: నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమమై నదని డిసిఎంఎస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉపా ధ్యాక్షులు బి. భీంరెడ్డి బీజేపి జిల్లా అధ్యాక్షులు కరణం వెంకట్‌రావు, మెమోరియల్ పాఠశాల విధ్యాడైరెక్టర్ కరణం ప్రహ్లాద్ రావు మండ ల విద్యాధికారి అహ్మద్ అబీబ్, మార్కెట్ కమిటి వైస్ చేర్మెన్ కొత్త ఉమాపతి రెడ్డి తెలం గాణ మాదిగ టీచ ర్స్ ఫెడరేషన్ మండల అధ్యాక్షులు దగ్గుల వెంకటయ్య లు సూచిం చారు. గురువారం మండల పరిధిలోని చౌడపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం శ్రీ సావిత్రిబాయి పూలె జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అధితిగా వచ్చేసిన వారు మాట్లాడుతూ సావి త్రిభాయి పూలె జ్యోతిరావు పూలె దగ్గర చదువు నేర్చుకొని ఆనాటి వంటింటికే పరిమితమైన స్త్రీలకు చదువు నేర్పిన భారత దేశ మొట్ట మొదటి ఉపా ధ్యాయురాలని వారు అన్నారు. ఈ సందర్భంగా చౌడపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మండలంలోని వివిధ పాఠశాలలో పని చేస్తున్న 70 మంది ఉపాధ్యాయులను గుర్తించి వారికి సన్మానం చేయడం ఎంతో అభినంద నీయమని వారు అన్నారు. ఉపాధ్యాయులను ప్రతి విద్యార్థి తల్లి దండ్రులు గౌరవించాలని ఉపాధ్యా యులు కూడ తమకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘణపూర్ వెంకటయ్య, లక్నపూర్ శ్రీనివాస్, మండల అంబేద్కర్ యువజన సంఘం సలహదా రులు పరిగి అశోక్, రమేష్ దాసు, రాములు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ ఎస్సైగా రవికుమార్

కొడంగల్, జనవరి 04, మనం న్యూస్:కొడంగల్‌లొ పనిచేస్తున్న ఎస్సై దస్రుకు సిఐ గా పదోన్నతి కల్పిస్తు రాష్ట హోంశాఖ సైబాబాద్‌కు బదిలి చయడంతొ, నూతన ఎసైగా రవికుమార్ బాద్యతలు చేపట్టారు. బుదవారం నాడు వికారబాద్ జిల్లా నవాబ్ పేట్ పొలిస్‌స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నా రవికుమార్ ను కొడంగల్ కు బదిలీ చేస్తు ఉత్తర్వులు జరి చేసింది. ఈ మేరకు కొడంగల్ పిఎస్ లో బాద్యతలు చేపడుతున్నట్టు ఎసై రవిఉమార్ తెలిపారు.

పిఆర్‌టీయు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కోట్‌పల్లి జనవరి 4 మనం న్యూస్: కోట్‌పల్లి మండలంలోని బార్వాద్ గ్రామ ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు సంఘ ఉపాధ్యాయులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయు ప్రధాన కార్యదర్శి విశ్వం పంతులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యలను తీర్చడంలో పీఆర్‌టీయు సంఘం ఎంతగానో సహకరిస్తుందని చెప్పారు. ఉపాధ్యాయ సమస్యలను తీర్చడం కొరకు ఎన్నో పోరాటాలు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు మండల అధ్యాక్షులు వెంకట్‌రెడ్డి, కోట్‌పల్లి జడ్‌పిఎచ్‌ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చక్రాల నర్సిములు, ఎ. జనార్ధన్ రెడ్డి, నారాయణ, పద్మనాభరావు మరియు ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

మల్కాజిగిరి వాసులకు ప్రాధాన్యతనివ్వాలి

- **ఇకనైనా ఉద్యమకారులకు, సీనియర్‌లకు కీలక బాధ్యతలు అప్పగించాలి**
- **పార్టీ అధి నాయకత్వానికి మహ్మద్ ఉస్మాన్ అభ్యర్ధన**



మహ్మద్ ఉస్మాన్

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 4, మనం న్యూస్ : టీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం అతి త్వరలో చే పడుతున్న నామినేటేడ్ పదవుల భర్తీలో మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఉద్యమ కారులకు, సీనియర్ నాయకులకు ప్రాధాన్యత నివ్వాలని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ మాజీ అద్యక్షుడు మహ్మద్ ఉస్మాన్ పార్టీ అధిష్టానాన్ని అభ్యర్థించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఎందరో నాయకులు తెలంగాణ మీద అభిమానంతో మల్కాజిగిరి నుండి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు నేటికి చాలా మందికి ఎలాంటి పదువులు లేకుండా పోవడంతో నిరుత్సాహంగా ఉన్నారని చెప్పారు. మల్కాజగిరి నియోజకవర్గంలో ఉన్న చురుకైన ఉద్యమకారులు, నాయకులు, పార్టీకి అంకిత భావంతో పని చేసే నాయకుల ఉన్నారని, పార్టీ అధిష్టానం ఈ దఫా చేపట్టనన్న నామినేటెడ్ పదవుల భర్తీలో తమకు , తమ లాంటి వారికి ప్రాధాన్యత నివ్వాలని , ఇస్తారని వారంతా ఆశతో ఉన్నారని ఉస్మాన్ చెప్పారు ఎన్నికలకు కేవలం ఏడాదిన్నర సంవత్సరం మాత్రవే ఉందన్నారు. టీఆర్ఎస్ పార్టీ ఆవిర్బావం నుండి పనిచేస్తున్న వారు ఎందరో ఉన్నారని, తపార్టీకి విధేయతతో పని చేయాలని ఉత్సుకతో ఉన్నారని ,ముఖ్యంగా మైనార్టీలకు, మహిళలకు కూడా నామినేటెడ్ పదువులు అప్పగించాలన్నారు. తమలాంటి సీనియర్‌లకు కేవలం పార్టీ పదవులే కాకుండా ప్రాధాన్నత ఉన్న కార్పొరేషన్ సంస్థలలో డైరెక్టర్ పదవులను అప్పగిస్తే పార్టీకి ధీర్ఘకాలిక ప్రయోజనం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉద్యమకారులకు సీనియర్‌లకు ఇకనైనా నామినేటెడ్ పదవులు దక్కేలా పార్టీ అధిష్టానం చొరవ తీసుకోవాలని, ఆ దిశగా మల్కాజిగిరి, ఎంపీ, ఎమ్మెల్యే , ఎమ్మెల్సీలు చూడాలని మహ్మద్ ఉస్మాన్ పేర్కొన్నారు.

కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

దోమ జనవరి 4 మనం న్యూస్: తెలంగాణ ఇంటి పార్టి రాష్ట్ర పోలి ట్ బ్యూరో సభ్యులు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా రామన్న మాది గను ఆ పార్టి నియమించింది. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు అభి మానులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యకమంలో ఆయన మాట్లాడుతూ పార్టి నాపై ఉంచిన బాధ్యతలను తూచ తప్పకుండ పని చేస్తానని అన్నారు. తెలంగాణలో దళిత కుటుంబాలు 32 లక్షలు ఉన్నా యన్నారు. వీరిలో 4 లక్షల 64 వేలు కుటుంబాలకు పూర్తిగా భూమి లేదు అని ఆయన తెలిపారు. కేసీఆర్ దళితులకు మూడు ఎకరాల భూ మి ఇస్తానని ఇచ్చిన హామిని పూర్తిగా తుంగలో తొక్కి ందని అన్నారు. దళితులను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాని దించే వరకు తెలం గాణ ఇంటి పార్టి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తుందని రామన్న మాదిగ అన్నారు.



సెమీస్‌లో మహారాష్ట్ర

క్వార్టర్స్‌లో ఉత్తర్‌ప్రదేశ్ ఓటమి

జాతీయ సీనియర్ కబడ్డీ

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: 65వ జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో మహారాష్ట్ర పురుషుల జట్టు సెమీఫైనల్లో ప్రవేశించింది. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో గురువారం జరిగిన పరుషుల విభాగం క్వార్టర్ ఫైనల్లో మహారాష్ట్ర జట్టు 44-36తో ఉత్తర్ ప్రదేశ్ జట్టును ఓడించి సెమీస్‌లో దూసుకెళ్లింది. మరో క్వార్టర్స్‌లో కర్ణాటక 51-31తో ఉత్తర్‌ఖాండ్‌ను ఓడించింది.

ఓటమి అంచుల్లో ఆంధ్ర

గుజరాత్‌తో కూచ్ బెహర్ క్రికెట్ టోర్నీ

విజయనగరం: కూచ్‌బెహర్ ట్రోఫీ అండర్-19 క్రికెట్ టోర్నీలో భాగంగా గుజరాత్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు ఓటమి అంచుల్లో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో గుజరాత్ జట్టు 318 పరుగులు చేసింది. మరోవెపు ఆంధ్రప్రదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 201, రెండో ఇన్నింగ్స్‌లో 179 పరుగులకే కుప్పకూలింది. ఇప్పుడు విజయం కోసం గుజరాత్‌కు రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 62 పరుగులే చేయాల్సి ఉంది. దీంతో చివరి రోజు ఆటలో ఆంధ్రకు ఓటమి తప్పదిగా కన్పిస్తోంది. గురువారం 268/7 ఓవర్‌నైట్ స్కోరుతో మూడో రోజు బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 318 పరుగులకు ఆలౌటైంది. దీంతో గుజరాత్‌కు 117 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఆంధ్రలో వంశీ క్రిష్ణ (67) తప్ప మిగతా బ్యాట్స్‌మెన్ చెతులెత్తేశారు. దీంతో ఆంధ్ర 179 పరుగులకే కుప్పకూలింది.

మిథాలీ సేనకు ఓటమి

సెంచరీతో చెలరేగిన మంధన

సీనియర్ వుమెన్స్ చాలెంజర్స్ ట్రోఫీ వన్డే క్రికెట్



టీమ్-రెడ్‌పై టీమ్-బ్లూ విజయం

మంధన

ఇండోర్: సీనియర్ వుమెన్స్ క్రికెట్ చాలెంజర్స్ వన్డే ట్రోఫీలో భాగంగా జరిగిన మ్యాచ్‌లో టీమ్-బ్లూ కెప్టెన్ స్మృతి మంధన అజేయ సెంచరీతో చెలరేగడంతో ప్రత్యర్థి మిథాలీ సేనాకు 8 వికెట్లతో భారీ ఓటమి తప్ప లేదు. మొదట బ్యాటింగ్ చేసిన టీమ్-రెడ్ (49.5 ఓవర్ల)లో 199 పరుగులకు ఆలౌటైంది. ఈ జట్టులో కెప్టెన్ మిథాలీ రాజ్ (72) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన టీమ్-బ్లూ (46.1 ఓవర్లలో) కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 200 పరుగులతో భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. టీమ్ బ్లూ సారథి మంధన (100 నాటౌట్), మోనా (44 నాటౌట్) పరుగులతో రాణించారు. గురువారం ఇక్కడ ప్రారంభమైన వన్డే మ్యాచ్‌లో టాస్ ఓడిన మిథాలీ జట్టు మొదట బ్యాటింగ్ చేపట్టింది. టీమ్-రెడ్ ఓపెనర్లు ప్రియా పూణియా (24), దీప్తి శర్మ (29) పరుగులు చేసి ఔటయ్యారు. అనంతరం కెప్టెన్ మిథాలీ రాజ్ ఒంటరి పోరాటం చేస్తూ, జట్టును ముందుకు నడిపించింది. ఈ క్రమంలోనే అర్ధ శతకం సాధించిన మిథాలీ రాజ్ 92 బంతుల్లో 8 ఫోర్లతో 72 పరుగులు చేసి రాజేశ్వరి బౌలింగ్‌లో వెనుదిరిగింది. మరోవైపు వికెట్ కీపర్ ఎస్‌బి. వర్మ (30) తప్ప మిగతా బ్యాట్స్‌వుమెన్ విఫలమయ్యారు. దీంతో టీమ్-రెడ్ జట్టు 199 పరుగులకు ఆలౌటై పోయింది. ప్రత్యర్థి బౌలర్లలో రాజేశ్వరి, రాధ పి యాదవ్‌లు చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమ్-బ్లూ జట్టుకు ఓపెనర్లు వనీత వీఆర్, స్మృతి మంధనలు శుబారంభాన్ని అందించారు. వీరూ తొలి వికెట్‌కు 67 పరుగులు



జోడించారు. అనంతరం దూకుడుగా ఆడిన రాధ యాదవ్ 45 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42 పరుగులు చేసి వెనుదిరిగింది. తర్వాత వచ్చిన ఎన్.ఎమ్. చౌదరి (13) పరుగులకే ఔటైంది. కీలక ఇన్నింగ్స్ ఆడుతున్న కెప్టెన్ మంధన 64 బంతుల్లో అర్ధ శతకం సాధించింది. అనంతరం మోనాతో కలిసి మంధన ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. వీరిద్దరూ కూడా చెలరేగి ఆడుతూ ప్రత్యర్థి బౌలర్లపై విరుచుక పడ్డారు. మరోవెపూ వీరూ చివరి వరకు అజేయంగా ఉండి తమ జట్టును విజయతీరాని చేర్చారు. ఈ క్రమంలోనే కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన మంధన 123 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 100 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. మరోవైపు ఈమేకు అండగా నిలిచిన మోనా కూడా (44) పరుగులు చేసి నాటౌట్‌గా ఉంది. దీంతో టీమ్-బ్లూ జట్టు 46.1 ఓవర్లలో 200/2 పరుగులు చేసి 8 వికెట్లతో భారీ విజయాన్ని నమోదు చేసుకున్నారు.

నితీష్ కుమార్ 441

ఆంధ్రప్రదేశ్ 801/2

నాగాలాండ్ 56-50/3

విజయ్ మర్చంట్ క్రికెట్ టోర్నీ



రాజ్‌కోట్: విజయ్ మర్చంట్ ట్రోఫీ అండర్-16 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా నాగాలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఆంధ్ర యువ బ్యాట్స్‌మన్ కె. నితీశ్ కుమార్ రెడ్డి (441) పరుగులతో విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో ఆంధ్ర ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 801/2 పరుగుల భారీ స్కోరును సాధించింది. అనంతరం ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 56 పరుగులకే కుప్ప కూలిన నాగాలాండ్, రెండో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 50/3 పరుగులు చేసింది. యువసంచలనంగా దూసుకెళ్తున్న నితీశ్ కుమార్ రెడ్డి బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లో విధ్వంసం సృష్టిస్తున్నాడు. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. 369/0 ఓవర్‌నైట్ స్కోరుతో గురువారం బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రప్రదేశ్‌కు ఓవర్‌నైట్ బ్యాట్స్‌మన్లు కె. నితీశ్ కుమార్, బి. యోగనందలు అద్భుత బ్యాటింగ్‌తో జట్టును భారీ స్కోరువైపు తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే యోగనంద 232 బంతుల్లో డబుల్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. మరోవైపు ఆంధ్ర జట్టు కూడా 500 పరుగుల మైలురాయిని దాటింది. అనంతరం కీలక ఇన్నింగ్స్ ఆడుతున్న యోగనంద 217 పరుగుల వద్ద ఔటయ్యాడు. వీరిద్దరు తొలి వికెట్‌కు 535 పరుగుల చిరస్మరణీయ భాగస్వామ్యాన్ని ఏర్పర్చారు. అనంతరం విధ్వంసక ఇన్నింగ్స్ ఆడుతున్న నితీశ్ కుమార్ 285 బంతుల్లోనే ట్రిపుల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇతనికి అండగా నిలిచిన పి. సుబ్రమణ్యం కూడా 52 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. ట్రిపుల్ సెంచరీ తర్వాత నితీశ్ కుమార్ మరింతగా చెలరేగి ఆడాడు. ఈ క్రమంలోనే ఆంధ్ర 112.3 ఓవర్లలో 700 పరుగుల మైలు రాయిని పూర్తి చేసుకుంది. అద్భుత ఇన్నింగ్స్ ఆడుతున్న నితీశ్ కుమార్ 345 బంతుల్లోనే 400 పరుగులను పూర్తి చేసుకున్నాడు. అనంతరం జట్టు స్కోరు 782 పరుగుల వద్ద విధ్వాంసక ఇన్నింగ్స్ ఆడుతున్న నితీశ్ కుమార్ ఔటయ్యాడు. చిరస్మరాణీయ ఇన్నింగ్స్ ఆడిన నితీశ్ కుమార్ 366 బంతుల్లో (60 ఫోర్లు, 7 సిక్స్)లతో 441 పరుగులు చేసి వెనుదిరిగాడు. అనంతరం ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌ను 127 ఓవర్లలో 801/2 పరుగుల వద్ద డిక్లేర్డ్ చేశారు. నితీశ్‌కు అండగా ఉన్న కెప్టెన్ సుబ్రమణ్యం (106) పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.

తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన నాగాలాండ్ గురువారం రెండో రోజు ఆట ముగిసే సమయానికి మూడు వికెట్లు కోల్పోయి 50 పరుగులు చేసింది.



క్రికెట్ టోర్నీని ప్రారంభించిన శాట్స్ చైర్మన్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి గురువారం క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. మహబూబ్ నగర్ జిల్లా, కోస్గి మండలం, హకీంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో నిర్వహించిన ''శ్రీ రాకమకొండ స్వామి వారి క్రికెట్ టోర్నమెంట్'' పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని పేర్కొంటూ, క్రీడా విభాగంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2% ఉద్యోగ రిజర్వేషన్‌ను త్వరలో ప్రవేశ పెట్టబోతుండడం వలన క్రీడాకారుల తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సాట్స్ చైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు. క్రీడలలో పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలతో ధీటుగా తెలంగాణ రాష్ట్రం కూడా ముందుకెల్లాలని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హకీంపేట గ్రామ సర్పంచ్ రాకం అరుణయాదయ్య, యాదవ్ మండల తెరాస నాయకులు రామకృష్ణ, హకీంపేట్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక తెరాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సానిటేషన్ పనులను జీహెచ్ఎంసీ సిబ్బంది చిత్తశుద్ధితో నిర్వహించాలి



ఉప్పల్ జోన్, జనవరి (మనం న్యూస్) : సానిటేషన్ పనులను జీహెచ్ఎంసి సిబ్బంది చిత్తశుద్ధితో నిర్వహించాలని ఉప్పల డిసి డాక్టర్ యాదగిరి రావు అన్నారు. గురువారం హబ్సీగూడాలో సానిటేషన్ పనులను అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సానిటేషన్ పనులు సక్రమంగా జరుగుతున్నాయా ,కాలనీ వాసులు సహకరిస్తున్నారా అని అడిగి తెల్సుకున్నారు. అదే విదంగా ఆటో డ్రైవర్లు సక్రమంగా పనిచేస్తున్నారా, జవాన్లు వస్తున్నారా అని అడిగి తెల్సుకున్నారు. సానిటేషన్ పనులు నిర్వహించడంలో సిబ్బంది ఎవ్వరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సుదర్శన్, సానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాంధీలో డాక్టర్ల వార్, పరేషాన్‌లో రోగులు

హైదరాబాద్ జనవరి4 (మనంన్యూస్) : గాంధీ ఆసుపత్రిలో కంటి ఆఫరేషన్‌కు చేరిన రోగులకు అప్తమాలజీ, వైద్యులు సిద్దమయారు. కానీ అనస్థిషియా వైద్యులకు అప్తమాలజీ వైద్యుల మధ్య గోడవ జరగడంతో అనస్థిషియా ఇచ్చిన ఐదు మంది రోగులను అఫరేషన్ థియేటర్ వర్ద వదిలి వైద్యులు వెళ్లి పోయారు. దీనితో రోగలుదిక్కులేని స్థితిలో గంటల తరబడి ఆఫరేషన్ థియేటర్ వర్ద పడిగాపులు కాసారు. రోగుల బందువులు అందోళన వ్యక్తం చేశారు. ఈవిషయంపై సూపరింటెండెంట్ వివరణ కోరగా దాటవేత దోరణి ప్రదర్శించి జరిగిన విషయాన్ని దాచి పెట్టే ప్రయత్నం చేశారు.

నేడు బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ కార్యవర్గ సమావేశం

కూకట్‌పల్లి, డిసెంబర్ 4, మనం న్యూస్ : భారతీయ జనతాపార్టీ మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం కెపిహెచ్‌బి కాలనీలోని వన్ ప్లస్ హోటల్ లో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షురాలు వడ్లమూడి సులోచన ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి జాతీయ మహిళా మోర్చ అధ్యక్షురాలు విజయరహత్కర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు.



ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యసిబ్బంది తరుపున డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్ అధికారిణి డాక్టర్ వై. లలితకుమారికి తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్సన్ కమిటీ మహిళా అధ్యక్షురాలు, ఎస్.కె. ప్రసన్న, ఉపాధ్యక్షురాలు అరుణ, జాక్ నాయకుడు శిరాజ్ నూతన సంవత్సర శుభాకాక్షలు తెలిపారు.

హైదరాబాద్, మనం న్యూస్



యూసుఫ్ గూడ డివిజన్‌కు చెందిన 13మంది లబ్ధిదారులకు కార్పొరేటర్ సంజయ్ గౌడ్ సమక్షంలో కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు బసవరాజ్, నర్సింగ్ దాస్, దినేశ్ చౌదరి తదితరులు. (అమీర్‌పేట, మనం న్యూస్)

మాటలకే పరిమితమైన టీఆర్ఎస్

• చేతల్లో లేని అభివృద్ధి



గ్రామస్థులతో ముచ్చటిస్తున్న చెరుకు ముత్యంరెడ్డి

మిరుదొడ్డి, జనవరి 4, మనం న్యూస్ః కాంగ్రెస్ హయాంలో జరిగినటువంటి అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వంలో జరగడం లేదని మాజీ మంత్రి చెరుకుముత్యంరెడ్డి ఆరోపించారు. గురువారం ఆత్మీయపలకరింపు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లింగుపల్లి గ్రామంలో కార్య కర్తలను కలిసి ప్రజలతో మమేకమై వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన నిధులు, మన నియామకాలు మనకు వసాయనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మాట లకు పరిమితమై ప్రజలను మోసం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇండ్లు నిర్మించుకోవడానికి ఒక్కో ఇంటికి రూ. 1.5 లక్షల చొప్పుని నిధులు మం జూరు చేస్తే రాష్ట్ర ప్రభు త్వం డబుల్ బెడ్రూంల పేరుతో ప్రజలను మోసం చేస్తుందన్నా రు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తాన ని చెప్పినప్పటికీ మండల పరిధిలోని లింగుప ల్లి గ్రామంలో ఉన్న ఏ ఒక్క దళితు నికి భూమి ఇవ్వలేదన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చాల్సిందిపోయి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందన్నారు. ప్రజ ల పక్షాన నిలబడి ప్రజ ల సమస్యలు తీర్చడం కోసం వారి పక్షాన నిలబడి ఆందోళన కార్యక్ర మాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ నాయకులు అల్వాల కిష్ట య్య, నేరెండ్ల భూమా గౌడ్, చెప్యాల రాజుతోపాటు లింగుపల్లి గ్రామసు ధ్థులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

డబుల్ నిర్మాణాల్లో సిద్దిపేట జిల్లా ముందంజ

- **ఇప్పటికే 1630 ఇండ్లు లబ్ధిదారులకు అందజేత**
- **మిగితావి జూన్‌లోపు పూర్తి**
- **జిల్లా నోడల్ అధికారి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు**



డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు పరిశీలిస్తున్న నోడల్ అధికారి

దుబ్బాక, జనవరి 4, మనం న్యూస్ః డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా ముందుందని జిల్లా నోడల్ అధికారి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం రోజున దుబ్బాకలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. సిద్దిపేట జిల్లాకు 11 వేల ఇండ్లు మంజూరు కాగా 9 వేల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 1630 ఇండ్ల ను నిరుపేద కుటుంబాలకు అందించామన్నారు. 2500ల ఇండ్లు ప్లాస్టరింగ్‌తోపాటు పూర్తి దశకు చేరుకున్నాయన్నారు. మిగితావన్నీ జూన్‌లో పూర్తి చేసి నిరుపేదలకు అందిస్తామన్నారు. డబు ల్‌బెడ్ రూం నిర్మాణాలు రూ. 600 కోట్లతో ప్రతిపాదనతో ప్రారంభం కాగా రూ. 299 కోట్లు నిర్మాణానికి ఉపయోగించామన్నారు. వీటన్నింటిని నిరుపేదలందరికి అందించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో అధికారుల పర్యవేక్షణలో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం రవిందర్, ఏఎంసి ఛైర్మన్ గుండెల్లి యెల్లారెడ్డి, వైస్ ఛైర్మన్ నారాగౌడ్, రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు మంద లక్ష్మారెడ్డి, మల్లాయపల్లి గ్రామం మాజీ సర్పంచ్ మల్లేశంగౌడ్, టీఆర్ఎస్ నాయకులు పడాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ మర్చిపోతున్న ఉప్పల్ ఎమ్మెల్యే

– కార్పొరేటర్ శాంతి



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శాంతి

నాచారం, జనవరి 4 మనం న్యూస్ : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను లబ్ధిదారులకు పంపిణీ చేసేటప్పుడు ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ ప్రోటోకాల్ మర్చిపోయి వ్యవహరిస్తున్న తీరుపై నాచారం కార్పొరేటర్ శాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాచారంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిరుపేద అడ్డ బిడ్డలకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ విషయంలో నాచారం డివిజన్‌కు చెందిన లబ్ధిదారులను తన నివాసంకు పిలిపించుకోని ఎట్లా ఇస్తారని అన్నారు. ఎమ్మెల్యేకు పేదలపై అంద ప్రేమ ఉంటే తన సొంత డబ్బులను అందిస్తే కార్పొరేటర్‌గా నాకేమి అభ్యంతరం లేదని అన్నారు. కనీసం ఎమ్మెల్యేగా ప్రోటోకాల్ తెలుసుకొకుండా ప్రభుత్వ పథకాలను ఎట్లా లబ్ధిదారులకు పంపిణి చేస్తారని ఎమ్మెల్యే ప్రభాకర్‌ను సూటిగా ప్రశ్నించారు. అందుకు అవగహన ఉన్న ఉప్పల్ మండల తహశీల్దార్ ఎట్లా ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు చెక్కులు అందిస్తారని పేర్కొన్నారు. తక్షనమే ఎమ్మెల్యేకు భజను చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకొవాలని ఆమె డిమాండ్ చేశారు. ఓ ఎమ్మెల్యేగా ప్రోటోకాల్ పట్టించుకొకుండా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌ను నాచారం డివిజన్‌లో ఎట్టా అడుగుపెడుతాడో చూపిస్తానని సవాళు విసిరారు. ఇప్పటికైన ఎమ్మెల్యేగా తన వైఖరి మార్చుకోకపోతే కాప్రా, ఉప్పల్ సర్కిల్‌ల ప్రజలు తగ్గిన బుద్ధి చేప్పె రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ప్రతి సమస్యను తను రాజకీయం కోసం వాడుకుంటు ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే ఎత్తుగడలను ప్రజలు నిక్షీతంగా గమనిస్తున్నారనే విషయం మార్చిపోతే భావిష్యత్ అందకారం అవుతుంది కార్పొరేటర్ శాంతి అన్నారు.



దిలుసుఖ్ నగర్ శ్రీ షిరిడి సాయి సంస్థాన్ దేవాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంస్థాన్ ట్రస్ట్ ఛైర్మన్ బి. వెంకటయ్య, వైస్ ఛైర్మన్ జి.భూమయ్య

గడ్డిఅన్నారం, మనం న్యూస్



ఉప్పల్‌లోని పూసల సంఘం అధ్వర్యంలో వారి కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలండర్‌ను అవిష్కరిస్తున్న ఆ సంఘం అధ్యక్షుడు పులి శ్రీనువాసు, గౌరవ అధ్యక్షుడు శెని వెంకటేశం, ప్రధాన కార్యదర్శి గుంటుపల్లి శ్రీనువాసు తదితరులు ఉప్పల్, మనం న్యూస్

దివ్యాంగులకు వరం సెన్సార్ పార్క్

మలక్‌పేట్‌లో ఏర్పాటు చేసిన బల్దియా

'జీహెచ్‌ఎంసీ వికాసం'లో భాగంగానే..

నేడు ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్



హైదరాబాద్ సిటీ, జనవరి 3(మనం న్యూస్): హైదరాబాద్ పరిధిలో దివ్యాంగుల సౌకర్యం కోసం మలక్‌పేట్ లూయిబ్రెయిలీ ఫ్లైఓవర్ మధ్యలో రూ. 1.77కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన నేషనల్ పార్కు, అందులో ఏర్పాటు చేసిన సెన్సార్ బ్లాక్‌ను రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, మేయర్ బొంతు రామ్మోహన్ శుక్రవారం ప్రారంభించనున్నారు. వినికిడిలోపం, మానసిక వైకల్యం, దృష్టిలోపం, అర్థోపెడిక్ సంబంధిత సమస్యలతో వచ్చే దివ్యాంగుల సౌకర్యార్థం ఈ సెన్సార్ కేంద్రాన్ని జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసింది. వివిధ ఆరోగ్యపరమైన సమస్యలతో వచ్చే దివ్యాంగులకు ప్రత్యేక చికిత్సలు నిర్వహించే ఈ సెన్సార్ కేంద్రాన్ని రూ. 52.10 లక్షల వ్యయంతో నిర్మించారు. ఈ కేంద్రానికి చికిత్సల నిమిత్తం వచ్చే దివ్యాంగ పేషంట్లకు నామమాత్రంగా రూ. 20 నుంచి 50 రూపాయలు ఫీజు వసూలు చేస్తారు. ఈ ప్రత్యేక సెన్సార్ కేంద్రంలో 38లక్షల రూపాయల వ్యయంతో నాలుగు చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు. సెన్సార్ బ్లాక్‌తో పాటు అందంగా తీర్చిదిద్దిన లూయిబ్రెయిలీ పార్కును ఏర్పాటు చేశారు. ఈ సెన్సార్ పార్కులో సీసీ కెమెరాలను కూడా యశోద ఆస్పత్రి, మలక్‌పేట్ రేస్‌కోర్టు, ఎల్ అండ్ టీ సహకారంతో ఏర్పాటు చేస్తున్నారు. పది మంది సభ్యులుగా ఉన్న కమిటీ యూజర్ చార్జీలను అందజేస్తుంది. జీహెచ్‌ఎంసీ వికాసం ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న సెన్సార్ కేంద్రం దివ్యాంగులకు వరం కానుంది.

ముసారాంబాగ్‌లో ఇండోర్ స్టేడియం..

రూ. 1.20కోట్ల వ్యయంతో నిర్మించిన ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియాన్ని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు శుక్రవారం ప్రారంభించనున్నారు. మూసారాంబాగ్ శ్రీపురం కాలనీలో నిర్మించిన ఈ స్టేడియంకు 60లక్షల రూపాయలను జీహెచ్‌ఎంసీ కేటాయించగా మరో 60లక్షల రూపాయలు హైదరాబాద్ పార్లమెంటరీ అభివృద్ధి నిధుల నుంచి అసదుద్దీన్ ఓవైసీ కేటాయించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే బలాల, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ తదితరులు హాజరు కానున్నారు.

చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పరిశీలన



గచ్చిబౌలి, జనవరి 4, మనం న్యూస్: గచ్చిబౌలి, కొండాపూర్ డివిజన్ల పరిధిలోని చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులను గురువారం గ్రేటర్ హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్ అధికారులతో కలిసి పరిశీలించారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మల్కం చెరువును స్థానిక కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబతో కలిసి పర్యవేక్షించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎస్ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ) ద్వారా చెరువుల సుందరీకరణ, పూడికతీత, సైక్లింగ్ ట్రాక్, బోటింగ్ పనులను చేపట్టినట్టు మేయర్ తెలిపారు. కొన్ని సాఫ్ట్‌వేర్ సంస్థలతో కలిసి ఇక్కడ చెరువుల అభివృద్ధి చేపట్టినట్టు పేర్కొన్నారు. ఆయా పనుల పురోగతిపై అధికారులతో ఆయన చర్చించారు. అనంతరం ఆయన దుర్గం చెరువుని కొండాపూర్ కార్పొరేటర్ షేక్ హమీద్‌పటేల్‌తో కలిసి సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న సుందరీకరణ, రూ. 95 కోట్ల వ్యయంతో చేపట్టిన కేబుల్ వంతెన, రూ. 45 కోట్లతో చేస్తున్న వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్ పనులను, రూ. 50 లక్షల వ్యయంతో సాగుతున్న గుర్రపుడెక్క తొలగింపు పనులను మేయర్ బొతు పర్యవేక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన దుర్గం చెరువు కేబుల్ వంతెన పనులను సకాలంలో పూర్తి చేయటానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ కమిషనర్ హరిచందన, సర్కిల్ ఉప కమిషనర్ మమత, ఇరిగేషన్ ఎస్ఈ శేఖర్‌రెడ్డి, డీఈ దయానంద్, ఈఈ నాగరాజు, ఇంజినీరింగ్ విభాగం ఈఈ సుదర్శన్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ హరి, ఎస్ఆర్‌పి కిరణ్, స్థానిక నాయకులు శ్రావణ్, మాణిక్యం, కిరణ్, ఉస్మాన్ పాల్గొన్నారు.



జీహెచ్‌ఎంసీ సెంట్రల్ జోన్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్‌గా పనిచేస్తున్న నల్లవెల్లి జనార్ధన్‌రెడ్డి రచించిన 'జీహెచ్‌ఎంసీలో జీఎస్టీని అర్థం చేసుకోవడం ఎలా?' అనే పుస్తకాన్ని జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి. జనార్దన్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు.

- హైదరాబాద్ సిటీ, మనం న్యూస్

లైబ్రరీ సైన్స్ సర్టిఫికెట్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, జనవరి4(మనంన్యూస్): కాచిగూడాలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ పై అసక్తిగల అభ్య ర్థులు ఈనెల 17వ తేదిలోగా అడ్మిషన్లు పొందాలని సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామ్‌చందర్ తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ లైబ్రరీ సైన్స్‌లో 5 నెలల సర్టిఫికెట్ కోర్సులో చేరడం వల్ల లైబ్రరీలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఈకోర్సు చేయ దలచిన వారు కనీస విద్యా అర్హత ఇంటర్మీడియట్, అపై విద్యా అర్హతలు గల వారు మాత్రమే అర్హత పోందుతారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9542539185 నంబర్లో సంప్రదించాలని కోరారు.

అమీర్‌పేట్ టు అమెరికా..!

చిత్రం ఆడియో విడుదల చేసిన మేయర్ రామ్మోహన్



హైదరాబాద్ సిటీ, జనవరి 3(మనం న్యూస్): అమీర్‌పేట్ టు అమెరికా అనే చిత్రం ఆడియోను నగర మేయర్ బొంతు రామ్మోహన్ గురువారం ఆవిష్కరించారు. డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ కూడా పాల్గొన్న ఈ ఆడియో సీడీ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన యువకులు రూపొందించిన 'అమీర్‌పేట్ టు అమెరికా' చిత్రం నగరవాసులతో పాటు అమెరికా తదితర విదేశాల్లో స్థిరపడ్డవారిని కూడా ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. చిత్రం ఆడియో పాటలు బాగున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, కోమండూరి రామ్మోహన్, పద్మజ, మధన్లతో పాటు చల్లా భానుకిరణ్, కిశోర్‌గౌడ్, కొడకండ్ల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.